


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 08-03-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 154 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### హామీ ఇచ్చాక

# నెరవేర్చాల్సిందే

- విభజనపై సమన్యాయం చేయాలి
- రఫేల్ గుట్టు విప్పితే కేసు పెడతారా?
- జగన్‌కు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తోంది
- కేంద్రం నమ్మించి మోసం చేసింది
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



అమరావతి: కేంద్రం నమ్మించి మోసం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ఒక హామీ ఇచ్చాక మాట్లాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. హామీలు నెరవేరకపోవడంతో 5 కోట్ల మంది దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. విభజన జరిగినప్పుడు రెండువైపులా సమన్యాయం చేయాలి. హామీలను నెరవేర్చకపోగా మనల్ని అణగదొక్కే యత్నం చేస్తున్నారు. ఐటీ, సీబీఐ వంటి సంస్థలతో మనపై దాడులు తరువాయి 2లో..

## వైసీపీలో చేరిన సహజ నటి జయసుధ

- బాబుకి ఝలక్ .. టీడీపీలో సరైన గుర్తింపులేదు
- జగన్ సమక్షంలో పార్టీలో చేరిక
- వైసీపీకి పెరుగుతున్న సెలబ్రిటీ మద్దతు



హైదరాబాద్ః హైదరాబాద్: ప్రముఖ సినీ నటి జయసుధ వైసీపీలో చేరారు. గురువారం ఆమె లోటస్‌పాండ్‌లోని వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. అనంతరం జగన్ ఆమెకు కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ జగన్ సీఎం కావడం ఖాయమన్నారు. ప్రస్తుతం తనకు ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన లేదన్నారు. జగన్ సూచనల మేరకు, పార్టీ విధానాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతోనే తాను సికింద్రాబాద్ ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. సినీ ప్రముఖులు జగన్‌ను కలవడంలో తప్పు ఏముందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీ వైఎస్‌ఆర్సీపీలో చేరికలు ఊపందుకున్నాయి. ఒకవైపు కీలక నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జగన్.. మరోవైపు సినీ గ్లామర్‌ను పొలిటికల్‌గా ఉపయోగించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే నాగార్జున, సుమంత్, మంచు విష్ణు, మోహన్ బాబు, తదితరులు జగన్‌కి తరువాయి 2లో..

## వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న టీడీపీ

- ఏపీలో సైబర్ దొంగలు
- వైఎస్సార్సీపీ నేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: ప్రభుత్వం దగ్గర ఉండాల్సిన సమాచారం ప్రైవేటు వ్యక్తులు దగ్గర ఉండటం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగమని వైఎస్సార్సీపీ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. విశాఖ పట్నంలో బొత్స విలేకరులతో మాట్లాడుతూ.. ఐటీ గ్రిడ్‌పై తెలంగాణా పోలీసులు విచారణ జరిపిస్తే ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి, అతని తనయుడు నారా లోకేష్ బాబుకి ఉలిక్కిపాటు ఎందుకని ప్రశ్నించారు. సంబంధం లేకపోతే ఐటీ గ్రిడ్స్ సీఈవో దాకవరపు అశోక్ ఎందుకు పరారీలో ఉన్నారని అడిగారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైబర్ దొంగలు పడ్డారని, వాళ్లు చిన్న దొంగలు కాదు... గజ దొంగలని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్‌లు చట్టంలో లొసుగులు తెలిసిన పెద్ద దొంగలని తూర్పారబట్టారు.

విజయనగరంలోని కొందరు టీడీపీ తరువాయి 2లో..

## డేటా పోయినట్లు ఫిర్యాదు చేయలేదు

### హోంశాఖ మంత్రి చినరాజప్ప



అమరావతి: ఏపీ ప్రభుత్వ డేటా పోయినట్లు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని హోంశాఖ మంత్రి చినరాజప్ప వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ జరగని తప్పు జరిగినట్లు నిరూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐటీ గ్రిడ్స్ వ్యవహారంపై ప్రభుత్వం సిట్ వేసే యోచనలో ఉందని వెల్లడించారు. ఈ విషయంలో నిజానిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. ఫారం-7 ఎవరైన ఇవ్వవచ్చు.. విచారణ జరిపి ఈసీ తొలగిస్తుందని తెలిపారు. ఓట్లు తొలగించాలని దరఖాస్తు చేసినట్లు జగనే స్వయంగా వెల్లడించారని మంత్రి చెప్పారు. తెలంగాణలోనూ 25 లక్షల ఓట్లు తొలగించి ఎన్నికలకు వెళ్లారు.. అదే వ్యూహాన్ని వైకాపా ఇక్కడ కూడా అమలు చేయాలని భావిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఎలా మేలు చేయాలో చంద్రబాబుకు తెలుసన్నారు.

## కొత్త నాణేలు విడుదల

- రూ. 1, రూ. 2, రూ.5, రూ.10, రూ. 20 కొత్త నాణేల విడుదల
- దివ్యాంగులకు సాయపడేలా ప్రత్యేక ఫీచర్లు

న్యూఢిల్లీ : రూ. 1, రూ. 2, రూ. 5, రూ. 10, రూ. 20 నాణేలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం విడుదల చేశారు. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్నవారికి సహాయపడేలా వీటిని ప్రత్యేకంగా డిజైన్ చేశామని ప్రధాని తెలిపారు. న్యూఢిల్లీలో ప్రధాని ఇంటి వద్ద నిర్వహించిన నాణేల విడుదల కార్యక్రమానికి అంధ విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కొత్తగా చలామణిలోకి వచ్చిన నాణేలలోని వైవిధ్యపూరితమైన ఫీచర్లు తరువాయి 2లో..






## అవినీతి నిజమే..

### మోదీని విచారించాల్సిందే

### రఫేల్‌పై రాహుల్ ధ్వజం



దిల్లీ: రఫేల్ ఒప్పందం విషయమై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి పదునైన విమర్శలు చేశారు. రఫేల్ ఒప్పందానికి సంబంధించిన పత్రాలు చోరీకి గురయ్యాయని కేంద్రం నిన్న సుప్రీంకోర్టుకు వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిపై రాహుల్ స్పందిస్తూ.. పత్రాలు చోరీ అయ్యాయని ప్రభుత్వం చెప్పిందంటే అందులోని సమాచారం నిజమైనదేనని స్పష్టమవుతోంది. అంటే ఒప్పందంలో అవినీతి జరిగిందని రుజువైంది అని కేంద్రాన్ని దుయ్యబట్టారు.

రఫేల్ అంశంపై తాజాగా రాహుల్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రఫేల్ పత్రాలు కన్పించకుండా పోయాయి. అంటే అందులోని సమాచారం నిజమేనని తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ జనరల్ అబ్జర్వరుగా అజయ్ జైన్

### ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్‌తో చర్చ .. సమస్యలు ఉంటే తెల్పొచ్చని సూచన



విశాఖపట్నం: శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్నం ఉపా ధ్యాయ నియోజక వర్గం ఎన్నికల జనరల్ అబ్జర్వరుగా రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ నియమితులయ్యారు. గురువారం విశాఖకు వచ్చిన ఆయన కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కరును కలసి ఎన్నికల ముందస్తు ఏర్పా ట్లపై చర్చించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఆమోదం అంశాలపై ఆరాతీశారు. 8వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు, 22న ఎన్నికల నిర్వహణకు, 26న తరువాయి 2లో..



# కార్మికులు సంక్షేమ మండలిలో సభ్యులుగా చేరి లబ్ధి పొందాలి





కాత్రేనికోన : ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికులంతా సంక్షేమ మండ లిలో సభ్యులుగా చేరి వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పొందాలని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సభ్యులు రాష్ట్ర టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి గల్లా రాము అన్నారు. కాత్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో గురు వారం కోదండ రామ ప్రయివేటు ఎలక్ట్రికల్ జనరల్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి గల్లా రాము ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మండలిలో సభ్యులుగా చేరడానికి స్థానిక సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని వీటిని పూర్తి చేసి రెండు పాస్ పోర్టు ఫోటోలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు 110 రూపాయలు ఇచ్చి సభ్యులుగా చేర వచ్చునని రాము తెలిపారు. అనంతరం గల్లా రాము ను కార్మికులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అత్తిలి సురేష్ కుమార్,బాలాజీ రావు, శ్రీనివాస్, గణేశ్వర రావు, సత్యనారాయణ, ఆనందరావు, పలివెల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



9వవార్డు పరిధిలో గల సింహాద్రిపురం, హెచ్‌బి కాలనీ, పాత వెంకోజిపాలెంకు చెందిన పలువురు యువకులుగురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు కార్యక్రమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రెండుసార్లు ఓటమి పాలైనా నిరంతరం ప్రజల మధ్య వున్న శ్రీనివాస్ వంశీకృష్ణ తప్పకుండా ఎమ్మెల్యే అయినట్లయితే మేలు చేస్తారనే నమ్మకంతో పార్టీలో చేరామన్నారు. పార్టీలో అందరికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్ వంశీ, రవీంద్రనాథన, దిలీప్‌కుమార్, జశ్వంత్‌వర్మ, దామోదర గుప్త, సాయి, మణి, శివ, కింగ్ వేణు, వాసుతో పాటు వార్డు అధ్యక్షుడు గిరిబాబు, సత్తిబాబు, త్రినాథ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హజ్రత్ ఖాజా గరీబీ నవాజ్ చందనోత్సవ వేడుకలు

కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ -అల్ ఖదీర్ కమిటీ సభ్యుల అధ్వర్యంలో నేడు హజ్రత్ ఖాజా గరీబీ నవాజ్ చందనోత్సవ వేడుకలు నిర్వ హిస్తునట్లు మస్జిద్ కమిటి ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈమేరకు చందనోత్సవ వేడుకల్లో బాగంగా శుక్రవారం ఉదయం 6 గంటలకు ఖురాన్ పఠనం, సాయంత్రం 4 గంటలకు చాదర్ ( పవిత్ర వస్త్రం ) చందన్ యాత్ర, రాత్రి 8 గంటలకు దావత్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# నిత్యావసర సరకులు పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస వాస్తవ్యులు శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బ్యాకరీ యజమానులు ఆదిమూలం నాగరాజు సతీమణి ఉమ, మరియు సత్యనారాయణ సతీమణి సంతోషి లు వ్యాపార రంగంలోనే కాకుండా సేవా రంగంలో కూడా మేము వున్నాం అంటూ శ్రీనగర్ కాలనీ లో వున్న ముగ్గురు పేద వాళ్ళు శాంత , పార్వతి, క్రిష్ణవేణి ,లకు వుయ్ కేర్ యు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి, వెంకటలక్ష్మి, మేరి పాల్గొన్నారు.

# వారపు సంత పాటలో నిబంధనలకు నీళ్లు



వేలంపాటలో పాల్గొన్న గుత్తేదారులు

మాకవరపాలెం : మండల కేంద్రం మాకవర పాలెం వారపు సంత పాటలో గుత్తేదారుల ఇష్టానురాజ్యంతో నిబంధనలకు నీళ్లు వొదిలారు. మండలంలో వారపు సంతలో ఆశీలు ద్వారా ఏటా లక్షలాధి రూపాయలు వస్తుండడంతో మాకవరపాలెం వారపు సంతలో పాట పాడేం దుకు గుత్తేదారుల్లో విపరీత డిమాండ్ ఉంది. దీనిలో భాగంగానే గతేడాది రూ.2.58 లక్షలకు పాడుకున్న గుత్తేదారునికి అధికారులు వారపు సంతను అప్పగించారు.

అయితే గడువుతేదీ ముగియడంతో తాజాగా గురువారం ఎంపీడీవో విద్యాసాగర్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాల యంలో వారపు సంత పాట నిర్వహించారు. పాట నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న పలు వురు గుత్తేదారులు హాజరైన ప్పటికీ పాత గుత్తే దారునికే మళ్లీ అధికార పగ్గాలు అప్పగిం చడంతో పలు విమర్శలు వినిపిస్తు న్నాయి. వేలం పాటలో పాల్గొన్న పలు గ్రామాల గుత్తే దా రులు సిండికేట్ కావడంతో రూ.వెయ్యి మాత్రమే పెంచి రూ.2.59 లక్షలకు తిరిగి అదే గుత్తేదారు సంతను చేజిక్కించుకున్నారు.

అయితే భారీగా డిమాండ్ ఉన్న మాకవర పాలెం వారపు సంత నిర్వాహణకు ఏడాదికి కేవ లం రూ.వెయ్యి మాత్రమే పెంచి అప్పగించ డంపై పలువురు పెదవి విరుస్తున్నారు.

# వివిఎంలపై అవగాహన కల్పించండ - జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం: ఓటరు నమోదు కాకుంటే సత్వరమే నమోదు చేసుకోవాలని వివిఎంలు, వివి ప్యాడ్‌లు వినియోగంపై పూర్తి అవగాహన కల్గిఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ సూచించారు. గురువారం కలక్టరేట్‌లో జరిగిన ఇవిఎం, వివి ప్యాడ్ల వినియోగం పై జరిగిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ విషయమై అధ్యాపకులు,, ప్రిన్సిపాల్స్ విద్యర్థులకు కూడా అవగాహనకల్పించాలన్నారు. ఫారం -ఎ ద్వారా కళాశాల విద్యర్థు లకు అర్హతగలిగినవారికి ఓటుహక్కు కల్పించాలన్నారు. కళాశా లల్లో విద్యర్థులకు ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు పిడబ్ల్యడి ఓటర్లకు సహాయం చేసేందుకు నియమించడం జరుగుతుందని, ఈశిక్షనా కార్యక్రమంలో ఇవిఎం నిర్వహణ నోడల్ అధికారి, సెట్విజ్ సిఇఓ బి.శాంతి, వివిధ డిగ్రీ, బియిడి కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తగరపువలసలో ర్యాలీ

భీమునిపట్నం : విద్యాసంవత్సరం ను రక్షించండనీ భీమిలి డివిజన్ కమిటీ ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో డి.ఇ. డి విద్యార్థినీ,విద్యార్థులు తగరపువలస లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017-19 డి.ఇ. డి విద్యార్థుల విద్యా సంవత్సరం ను రక్షించండనీ అన్నారు. పోరాడి తీరుతాం సాధించి తీరుతాం అన్న నినాదాలు తో తగరపువలస జంక్షన్ నుండి బైపాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఎస్సీ, బీసీ, ఓసీల రుణాల సబ్సిడీ విడుదల చేయాలని భారీ ధర్నా



విశాఖపట్నం ఎస్సీ కార్పోరేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న డిహెచ్‌పిఎస్, డికెఎస్ఎస్

విశాఖపట్నం : ఎస్సీ, బిసి, ఒసిల రుణ లబ్ధిదారుల సబ్సిడి మంజూరు చేయాలని కోరుతూ గురువారం విశాఖపట్నం ఎస్సీ కార్పోరేషన్ ఎదుట డిహెచ్‌పిఎస్, డికెఎస్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ గత నవంబర్ నెలలోనే విడుదల చేయాల్సిన సబ్సిడి విడుదల చేయకపోవడం వలన జిల్లాలోని లబ్ధిదారులు యూనిట్లు గ్రౌండ్ చేయడం జరగలేదన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌కి సంబంధించి ఆన్‌లైన్ వివరాల ప్రకారం 1861 మందికి సుమారు 32 కోట్ల 72లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. బిసి, ఒసి కార్పోరేషన్, ఫెడరేషన్స్‌కి సంబంధించి 6800 మందికి సుమారు 56 కోట్లు విడుదల చేయాల్సి ఉందని చెప్పారు. జిల్లాలో అన్ని కార్పోరేషన్స్‌కి సంబంధించి రూ.88 కోట్లు గత 5 నెలలుగా ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. దళిత హక్కుల పోరాట సమితి దళిత సంక్షేమ సేవా సంఘం సంయుక్తంగా లబ్ధిదారులతో కలిసి ఇడి కార్యా లయం ముందు జరిపిన నిరసన ధర్నాకు సంబం ధించి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ, బిసి కార్పోరేషన్ల ఇడిలకు వినతిపత్రం అందజేశారు. త్వరలో సబ్సిడి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డిహెచ్‌పిఎస్ సిటీ కార్యదర్శి జి.రాంబాబు, డికెఎస్ఎస్ డిస్ట్రిక్ సెక్రటరీ కె.మధు, హరిబాబు, ఎం.ఉదయ పాల్గొన్నారు.



ఇడిలకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మొదటి పేజీ తరువాయి

## వైసీపీలో చేరిన సహజ నటి జయసుధ

టచ్‌లో ఉండగా.. కమెడియన్ పృథ్వీ వైసీపీ కండువా కప్పుకుని కీలకపదవిని రాబట్టారు. ఇక పోసాని, భాను చందర్, విజయ్ చందర్, చోటా కె నాయుడు తదితరులు వైసీపీ పార్టీకి మద్దతు ప్రకటించారు. తాజాగా సీనియర్ నటి జయసుధ వైసీపీ పార్టీలో చేరారు. అయితే సహజనటిగా పేరొందిన జయసుధకు ఏపీలోనూ మంచి ప్రజాధరణ ఉండటంతో కీలకమైన విజయవాడ లేదా విశాఖపట్నంలోని ఒక స్థానంలో పోటీ చేస్తారని సమాచారం. 2009లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీకి ఎన్నికైన జయసుధ 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అనంతరం 2016లో టీడీపీ పార్టీలో చేరారు. అయితే జయసుధ టీడీపీలో ఉన్నప్పటికీ క్రియాశీలకంగా వ్యవహరించలేదు. తన సహ నటుడు మురళీమోహన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి జయసుధను టీడీపీలో జాయిన్ చేయించారనే ప్రచారం అప్పట్లో నడిచింది.

## హామీ ఇచ్చాక నెరవేర్చాల్సిందే

చేయిస్తున్నారు. హేతుబద్ధత లేని రాష్ట్ర విభజన వల్ల చాలా నష్టపోయాం. అప్పులు నెత్తిన పెట్టుకొని ఇక్కడకు వచ్చాం. హుదూద్, పెతాయ్ వంటి తుపాన్ల నుంచి నిలదొక్కుకొని ఉన్నాం. నవ నిర్మాణ దీక్ష, మహాసంకల్పం, జన్మభూమి ద్వారా స్ఫూర్తి తీసుకొచ్చాం. వ్యవసాయంలో 10.92 శాతం వృద్ధిని సాధించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానంలో ఉన్నాం. అతి తక్కువ అవినీతి ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉన్నాం. రెండంకెల వృద్ధి సాధించిన రాష్ట్రం ఏపీనే. రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తాం అన్నారు. రాజకీయ నాయకులు బాధ్యతతో పనిచేయాలి. రాష్ట్రంలో అభివృద్ధికి వైకాపా అడ్డంపడుతోంది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రఫేల్ కుంభకోణం గుట్టు విప్పిన రామ్‌పై కేసు పెడతారు. ఇటు మేం 20 ఏళ్ల నుంచి కార్యకర్తల డేటాను కంప్యూటరైజ్ చేస్తే ఆ సమాచారం దొంగిలించి మా ప్రభుత్వంపైనే కేసు పెడతారా..? మరో పక్క ఫారం-7 పెట్టి ఓట్లను తొలగిస్తారా..? తెలంగాణలో అనుసరించిన వ్యూహాన్నే ఇక్కడ అనుసరిస్తారా..? కార్యకర్తలు డేటా సేకరిస్తే తప్పు ఏంటి? ఒక ప్రైవేటు కంపెనీ డేటాను ఏ చట్ట ప్రకారం తీసుకుంటారు? ఓట్లను చెక్ చేసుకోవాలని ప్రతి కార్యకర్తకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ అరాచక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. జగన్‌కు హైదరాబాద్‌లో ప్రభుత్వం సహకరిస్తోంది. అక్కడి ఆర్థిక మూలాలను ఉపయోగించుకొని కేసులు పెడతున్నారు. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాలు ఆర్థిక ఉగ్రవాదుల్లా పనిచేస్తున్నారు. ఇటువంటి దాడులపై పోరాడుతాం అని చంద్రబాబు నాయుడు తెలిపారు.

## అవినీతి నిజమే..

స్పష్టమవుతోంది. దీన్ని బట్టి చూస్తే రఫేల్ ఒప్పందంలో మోదీ జోక్యం ఉంది. ఈ ఒప్పందంపై ప్రధానమంత్రి కార్యాలయం ఫ్రాన్స్‌తో సమాంతర చర్చలు జరిపారనేది రుజువైంది. పత్రాల చోరీపై దర్యాప్తు జరుపుతామని కేంద్రం చెబుతోంది. కానీ రూ. 30వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన వ్యక్తిపై(మోదీని ఉద్దేశిస్తూ) మాత్రం ఎలాంటి దర్యాప్తు చేపట్టట్లేదు. రఫేల్ ఒప్పందానికి మోదీ బైపాస్ సర్జరీ చేశారు. అనిల్ అంబానీకి ప్రయోజనం చేకూర్చేందుకే కొనుగోలును ఆలస్యం చేశారు. అవకతవకలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై దర్యాప్తు జరపాలి. ప్రధానిని కూడా విచారించాలి అని రాహుల్ అన్నారు. ఎన్డీయే హయాంలో ఉద్యోగాలు పోయాయి.. ఆర్థిక వృద్ధి పోయింది.. ఇప్పుడు రఫేల్ పత్రాలు కూడా కన్పించకుండా పోయాయని దుయ్యబట్టారు. కానీ చౌకీదార్ మాత్రం భద్రంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

## వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న టీడీపీ

నాయకుల వద్ద ఉన్న ట్యాబ్‌లలో ఇలాంటి సమాచారం ఉందని చెబితే పోలీసులు పట్టించుకోలేదని వెల్లడించారు. సేవా మిత్ర యాప్, టీడీపీ వెబ్‌సైట్ ఎందుకు ఆగిపోయాయో టీడీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని సూటిగా అడిగారు. మంత్రులు ఏం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందన్న ఫిర్యాదు మేరకు ఐటీ గ్రిడ్‌పై విచారణ జరుగుతోందని తెలిపారు. ఓటర్లకు సంబంధించిన ఆధార్, ఓటరు కార్డులు, బ్యాంక్ అకౌంట్ డేటా, పల్స్ సర్వే, ఏపీ ప్రభుత్వంలో జరుగుతున్న పథకాల వివరాలు ఐటీ గ్రిడ్ దగ్గర ఉన్నాయని, ఇవి ప్రభుత్వం దగ్గర మాత్రమే ఉండాల్సిన సమాచారం అన్నారు. సేవామిత్ర యాప్‌ని హఠాత్తుగా ఎందుకు మూత వేశారు? అని ఆయన ప్రశ్నించారు. అందులో ప్రభుత్వ సమాచారం ఉంది కనుకనే ఉలికిపాటు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో పాలించాలని అధికారం ఇస్తే దోచుకుంటారా? చివరికి డేటా కూడా దోచేస్తారా? ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనటంతో మొదలై చివరికి ఈ స్తితికి చేరారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. చివరికి స్పీకరు కూడా దిగజారిపోయారని పేర్కొన్నారు. ఇలాటి స్పీకర్‌ను ఇంత వరకూ చూడలేదన్నారు. స్పీకర్ స్థానంలో ఉండి తెలుగుదేశం దిగజారుడు రాజకీయాలకు సహకరిస్తారా? నీకైతే ఒక న్యాయం, వేరే వాళ్లకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. తప్పు చేయటం, బుకాయించటం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. ఎన్నికల సంఘం ఎందుకు స్పందించటం లేదు అని ప్రశ్నించారు. కలర్ ఫోటోలతో ఓటర్ల జాబితా ఐటి గ్రిడ్స్‌కు ఎలా చేరిందో ఎన్నికల సంఘం విచారించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ ఎన్నికల పరిశీలకుడు తైనాల విజయకుమార్, విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, విశాఖ పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, సమన్వయకర్తలు కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, మహిళా అద్యక్షురాలు గరికిన గౌరి, రాష్ట్ర కమిటీ నాయకులు కోలా గురువులు, రొంగలి జగన్నాధం, రామజోగి నాయుడు, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, అల్ల శివగణేష్, ఫరూకీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్త నాణేలు విడుదల

దివ్యాంగులకు బాగా సహాయ పడతాయన్నారు. 27 మిల్లీ మీటర్ల వ్యాసం కలిగిన ఈ 20 రూపాయల కాయిన్.. డోడెకాగన్ రూపంలో ఉంటుంది. 10 రూపాయిల కాయిన్ లాగానే 20 రూపాయిల కాయిన్ కూడా రెండు రకాల రంగుతో ఉంటుంది. దీనికి 12 అంచులు ఉంటాయి. మిగతా నాణేలు గుండ్రంగానే ఉండనున్నాయి. విలువ ఆధారంగా నాణేల పరిమాణం, బరువును డిజైన్ చేశారు. కాగా కేంద్ర ప్రభుత్వం రూ.20 నాణేన్ని తీసుకురావడం ఇదే తొలిసారి. కాయిన్ ఔటర్ రింగ్‌లో 65 శాతం కాపర్, 15 శాతం జింక్, 20 శాతం నికెల్ ఉంటాయి. ఇన్నర్ డిస్క్‌లో 75 శాతం కాపర్, 20 శాతం జింక్, 5 శాతం నికెల్ ఉంటాయి. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జనరల్ అబ్జర్వరుగా అజయ్ జైన్

ఓట్ల లెక్కింపునకు చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమస్యలు ఏమన్నా ఉంటే 9848882211కు ఫోన్ చేసి తమకు నేరుగా తెల్పొచ్చని పోటీలోనున్న అభ్యర్థులకు ఆయన సూచించారు.

కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఆమోదించిన నామినేషన్ల వివరాలు 8వ తేదీన నామినేషన్ల ఉప సంహరణకు చేసిన ఏర్పాట్లను ఆయకు వివరించారు. జి.వి.ఎం.సి. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో 26వ తేదీన ఓట్ల లెక్కింపు ఏర్పాటు చేస్తున్నామని, అక్కడే రిసెప్షన్ ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నామని, స్ట్రాంగ్ రూమ్‌లను కూడా అదే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. 21న ఎన్నికల సామాగ్రి పంపిణీ చేస్తున్నామని, 22న స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



యూత్ హాస్టల్‌లో నిర్వహించిన మూడు రోజుల పాటు జరిగిన శిక్షణా శిబిరంలో పాల్గొన్న కేంద్ర వైస్ చైర్మన్ ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ జి. చందన, ప్రసాద్, ధరణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి, జాతీయ యువజన అవార్డు గ్రహీత బి. హరివెంకట రమణ, నరసింహులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో వ్యక్తిత్వ వికాసం, రక్తదాన ఆవశ్యకత తదితర అంశాలపై ప్రతినిధులు ప్రసంగించారు. ఈ శిక్షణా ముగింపు కార్యక్రమంలో యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే 'ద డ్యాన్స్ ఇండియా'

- మహిళా దినోత్సవ పురస్కారాలు
- 'లెజెండ్' పురస్కారానికి పద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్ ఎంపిక
- 10 మందికి టార్చ్ బేరర్స్, బీకన్స్ ఆఫ్ లైట్, రేస్ ఆఫ్ హోప్, కిండిల్డ్ స్పిరిట్ పురస్కారాలు



విశాఖపట్నం: 'ద డ్యాన్స్ ఇండియా' అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు-2019 నేడు కళాభారతి ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల జాతీయ మాసపత్రిక ముఖ్య సంపాదకులు బీఆర్ విక్రమ్ కుమార్ ఈ ఏడాది 'లెజెండ్' పురస్కారానికి న్యూ ఢిల్లీకి చెందిన సుప్రసిద్ధ భరతనాట్య కోవిదురాలు 'పద్మభూషణ్' డాక్టర్ సరోజా వైద్యనాథన్, టార్చ్ బేరర్ (వెలుగు దివిటీలు) విభాగంలో ప్రఖ్యాత మోహినీయాట్టం నిపుణురాలు పద్మశ్రీ మోహినీ శివాజీ, ఒడిస్సీ నాట్య శిఖామణి పద్మశ్రీ అరుణా మొహంతీలను తమ నిపుణుల కమిటీ ఎంపిక చేసినట్టు ఆ ప్రకటనలో వివరించారు. బీకన్స్ ఆఫ్ లైట్ (విశిష్ఠ దీప శిఖ) విభాగంలో రమా వైద్యనాథన్ (ఢిల్లీ), గీతా నారాయణ్ ( విశాఖపట్నం) ఈ పురస్కారాలందుకోనున్నారు. రేస్ ఆఫ్ హోప్ (ఆశా కిరణాలు) విభాగంలో ముగ్గురు చొప్పున భరతనాట్యం- రూపా కిరణ్ (హాంగ్‌కాంగ్), కూచిపూడి నాట్యం-అచ్యుత మానస ( ఆంధ్ర ప్రదేశ్), సింహనందిని- ఓలేటి శ్రీలేఖ (తెంగాణ), కిండిల్ స్పిరిట్ (రగిలిన తృష్ణ) విభాగంలో భరతనాట్యం- శైలు ముఖర్జీ చటర్జీ (పశ్చిమ బెంగాల్), కథక్- చంద్రికా అగర్వాల్ (ఉత్తర ప్రదేశ్), భరతనాట్యం- ఐశ్వర్య నారాయణ్ ( కర్ణాటక) పురస్కారాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన ఆదాయపన్నుల శాఖ అదనపు కమిషనర్ డి. కోమలీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్టు విక్రమ్ తెలిపారు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి దేశం నలు చెరగుల నుంచి, విదేశాల నుంచి నాట్య నిపుణులను ఏర్చి కూర్చి తాము విశిష్ఠ రీతిలో సత్కరించే ఈ కార్యక్రమానికి కళాప్రియులందరికీ ఉచిత ప్రవేశం కల్పించామన్నారు.

ప్రేక్షకులు తమ చరవాణిలను నిశ్శబ్ధ మాధ్యమంలో ఉంచి తమకు సహకరించాలని విక్రమ్ సూచించారు.

## ఆరు నెలలుగా వేతనాల్లేని ఆరోగ్య వాలంటీర్లు

కొయ్యూరుః మన్యం ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఆరోగ్య వాలంటీర్లకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు జిల్లా ఆరోగ్య వాలంటీర్ల సంఘం నేత ఎన్.కిరణ్ తెలిపారు. ఐటిడిఎ అధికారులను దీనిపై సంప్రదిస్తే వారికి సంబంధం లేదని చెబుతున్నారన్నారు. ఇటీవల చింతపల్లి వచ్చిన స్మర్ఫ్‌కు చెందిన అధికారి మూర్తిని సంప్రదించగా త్వరలో జీతాలు ఖాతాల్లో వేస్తామని చెప్పినా వేయలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## టీడీపీ సమీక్ష సమావేశానికి తరలివెళ్లిన తమ్ముళ్లు

- వాహనం ద్వారా సంక్షేమ కార్యక్రమాల ప్రచారం
- జెండా ఊపి ప్రారంభించిన అశోక్‌గజపతిరాజు



విజయనగరంః సీఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు విజయవాడలో నిర్వహించు విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ సమీక్షలో పాల్గొనుటకు విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు అందరూ గురువారం ఉదయం అశోక్ బంగ్లా నుండి బస్సులో బయలుదేరారు. ఈ బస్సును పార్లమెంటు సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మీసాల గీత, రాష్ట్ర ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దుల నర్సింగరావు, ఎ.ఎమ్.సి. చైర్మన్ సైలాడ త్రినాధరావు, జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లి రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు ఎస్కే.ఎమ్. భాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు, విజ్జపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్దిదారుల స్పందనను తెలుపుతూ వాహనం వెనుక అద్దానికి అతికించే పోస్టర్లను ముద్రించి, ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను వినూత్నంగా పి.అశోక్ గజపతి రాజు ప్రచారం కల్పించడం జరుగుతోంది.

## 520మందికి ఉచిత వైద్య పరీక్షలు



సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో గురువారం సంపత్ వినాయక యూత్, గ్రామప్రజలు ఆధ్వర్యంలో విశాఖపట్నం జిమ్‌సర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 520 మందికి సాధా రణ వైద్య పరీక్షలు రక్త పోటు, మధుమేహం పరీ క్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేసారు. కంటిపరీక్షలు 120 మందకి జనరల్ పరీక్షలు 400 మందికి, 150 మందిని శస్త్ర చికిత్సల కొరకు విశాఖపట్నం జిమ్‌సర్ ఆసుపత్రికి గీతం బస్సులో తీసుకెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా,, రాజశేఖర్, మేనేజర్ ఎమ్ గోవింద్ సంపత్ వినాయక యూత్, ఎమ్.బంగారు నాయుడు, ఎస్ నాగరాజు, ఎస్ సురేష్, ఎస్ రవి, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాఖపట్నంః తమ సమస్యలు ముఖ్యమంత్రికి చెప్పేందుకు శాంతియుతంగా వెళ్తుంటే అరెస్టులు చేయడం అన్యాయమని సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్ అన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన చేపట్టిన విద్యుత్ కాంట్రాక్టు కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్భంధం ప్రయోగించిందని, దొంగలను వెంటబడి అరెస్టు చేసినట్లు కార్మికులను తరిమితరిమి పోలీసులు అరెస్టులు చేసారని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయడంతోపాటు వారిని క్రమబద్ధీకరించి నేరుగా వేతనాలు చెల్లించాలని, మంత్రిమండలి టైం స్కేలును అమలు చేయాలని, 2018 పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచాలని, పీస్‌రేటుపై పనిచేస్తున్న మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్లు, హమాలీ, ఎన్‌పిఎం కార్మికులను సంస్థలో విలీనం చేసుకొని స్కిల్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చలో సిఎం క్యాంపు కార్యాలయానికి ఎపి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక పిలుపునిచ్చిందన్నారు. ఈ పిలుపులో భాగంగా వీరి సమస్యలు ముఖ్యమంత్రిగారికి విన్నవించుకునేందుకు వెళ్తున్న కార్మికులను అరెస్టులు చేయడాన్ని సిఐటియు నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.

## రక్తదానంపై కార్మికులకు అవగాహన



నర్సీపట్నంః రక్తదానంపై టాటా కంపెనీ కార్మికులకు గురువారం రోటరీ క్లబ్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం వద్ద నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు చేస్తున్న టాటా కంపెనీ వారు మార్చి 4 నుంచి 9వ తేదీ వరకు సేఫ్టీ వీక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టాటా కంపెనీ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహాయంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు.

దీనిలో రోటరీ క్లబ్ ప్రతినిధులు అక్కడ పని చేస్తున్న కార్మికులను కలిసి రక్తదానం చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. అలాగే రక్తదానంపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లడ్ క్యాంపు ప్రోగ్రాం చైర్మన్ బేతిరెడ్డి విజయ్‌కుమార్, రోటరీ క్లబ్ సెక్రటరీ పి.నారాయణరావు, సీనియర్ నెంబరు తాతాజీ, టాటా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో మహిళా జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం

**మహిళలకు విస్తృత ఉపాధి అవకాశాలు .. ఘనంగా మహిళా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు**



విశాఖపట్నం : సమాజభివృద్ధిలో మహిళా జర్నలిస్టుల అత్యంత ప్రశంసనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సిఐడి డిఎస్‌పి ఎల్. నాగేశ్వరి, నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అదనపు డైరక్టర్ బి. సుమిదాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. దీనిని మహిళలంతా సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవలాని ఆమె ఆకాంక్షించారు. సిఐడి డిఎస్‌పి ఎల్. నాగేశ్వరి మాట్లాడుతూ పోలీసులతో పాటు జర్నలిస్టులు కూడా ఆహోరాత్రులు శ్రమిస్తూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జి.వి.యం.సి. డి.ఇ.ఓ. లక్ష్మీ నర్స మాట్లాడుతూ పురుషులకు ధీటుగా మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సుమారు 52 మంది మహిళా జర్నలిస్టులు, పలువురు ప్రతిభావంతులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తాను పదవీ బాధ్యతలు చేపట్టిననుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎన్. దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే ఆయా కార్యక్రమాలు విజయవంతం చేయగలుగు తున్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఆర్. నాగరాజు పట్నాయక్ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, జామి వరలక్ష్మి, సభ్యుల బృందం ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యక్షులు పి. నానాజీ కోశాధికారి పి.ఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు డేవిడ్‌రాజ్, గయాజ్, గిరిబాబు, శేఖరమంత్రి, దివాకర్, మాధవరావులతో, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 6

యానాంః 6వ తరగతి జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను వచ్చే నెల 6వ తేదీన జరుపుటకు నిశ్చయించడమైనదని ప్రిన్సిపాల్ అనూరాధ ఒక ప్రకటనలో తెలిపారు. కావున యానాం ప్రాంతానికి చెందిన అభ్యర్థులు మరియు తల్లిదండ్రులు 6న జరగబోవు పరీక్షకు హాజరు కావలెనని కోరడమైనదన్నారు. హాల్ టిక్కెట్ డౌన్ లోడింగ్ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారు కే.వి.బి కంప్యూటర్ సెంటర్, మినిసివిల్ స్టేషన్ దగ్గర, యానాం, (ప్రసాద్) ఫోన్: 9618845666 మరియు విష్ణు సీట్, యానాం (సాయి రామక్రిష్ణ), ఫోన్: 9866266582 సంప్రదించాలి. ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారు నేరుగా జవహర్ నవోదయ విద్యాలయ, మెట్లకూరు, యానాం చిరునామాలో సంప్రదించగలరని ప్రిన్సిపాల్, యం.అనురాధ ఒక ప్రకటనలో తెలియ జేసినారు.

హాల్ టికెట్‌లో ఏవైనా తప్పులు ఉన్నచో సరియైన ఆధారాలతో అనగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసినపుడు తీసుకున్న దాని ప్రింటు కాపీ తీసుకొని జవహర్ నవోదయ విద్యాలయ, మెట్లకూరు, యానాం చిరునామాకు సంప్రదించ వలసినదిగా తెలిపారు.. ఈ పరీక్షకు సంబందించిన ఇతర వివరముల కొరకు ఈ క్రింది హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్లకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు సంప్రదించగలరు. సీఎల్ఓ 1.9490655706, సీఎల్ఓ 2.9542191932 9000599220.

## పోతురాజుబాబు ఆలయ హుండీల ఆదాయం రూ.8.59

రావికమతంః రావికమతం మండలం కళ్యాణపులోవ ఉత్సవాలకు రూ.8.59లక్షల ఆదాయం వచ్చిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో ఎస్.వాసుదేవరావు తెలిపారు. మండలంలోని కళ్యాణపులోవలో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకూ జరిగిన పోతురాజుబాబు, పెద్దింటమ్మవార్ల ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఇందులో తలనీలాలు, కొబ్బరిచిప్పల వేలం ద్వారా రూ.2.4లక్షలు, పోతురాజుబాబు, పెద్దింటమ్మవార్ల హుండీల ద్వారా రూ.4లలక్షల 18వేల 415లు, అలాగే దర్శనం టిక్కెట్లు ద్వారా రూ.1లక్ష 79వేల 960లు, కేశఖండన టికెట్ ద్వారా రూ.21వేలు 150లు ఆదాయం లభించిందని ఈవో వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది కళ్యాణపులోవ భక్తుల తాకిడి తగ్గడంతో సుమారు రూ.లక్ష ఆదాయం తగ్గిందన్నారు.

## 9న సుఖప్రసవంపై గర్భిణీలకు అవగాహన సదస్సు

రోలుగుంటః స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 9న గర్భిణీలకు సుఖప్రసవం పాటించాల్సిన జాగ్రత్తలపై అవవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి విమలగిరి తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ నెలా ప్రధానమంత్రి మాతృత్వ సురక్షణ వైద్య తనిఖీల వల్ల పేద కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. కావున గర్భిణీలు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

నాతవరంః ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నాతవరం ఎంపిడిఒ రోజారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ జెండాలు, బ్యానర్లు ఉండరాదన్నారు. ఎన్నికల పరిశీలకులు గ్రామాల్లో సందర్శించినప్పుడు పార్టీ జెండాలు, కటౌట్లు కనిపిస్తే సంబందిత కార్యదర్శులపై, వీఆర్వోలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించాలన్నారు.

## తైక్వాండోలో సాయికుమార్‌కు స్వర్ణం

యలమంచిలి రూరల్ః ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్ కళాశాలల తైక్వాండో పోటీల్లో యలమంచిలి గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాలకు బంగారు పతకం లభించింది. డిగ్రీ విద్యార్థి రాజాన సాయికుమార్ 63 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ కె.మాలాద్రి తెలిపారు. ఈ నెల 8 నుంచి 12 వరకు హర్యానాలో మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న అంతర్ విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో సాయికుమార్ పాల్గొంటారన్నారు.

## గాయత్రి ఆసుపత్రిని సందర్శించిన జివియంసి కమిషనర్



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ మరికావలస లోగల గాయత్రీ ఆసుపత్రిని జీవీఎంసీ కమీషనర్ హరినారాయణ గురు వారం సందర్శించారు, గాయత్రీ ఆసుపత్రి లో ఆర్థోపెడిక్స్ వార్డ్ కోసం నూతనంగా అమర్చిన లిఫ్ట్ ను ప్రారంభించారు అనంతరం ఆసుపత్రిలోని పలు వార్డులను వైద్యులతో కలసి పరిలించి వివ రాలు అడిగి తెలుసుకొన్నారు, ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు, వారిబంధువులతో కాసేపు ముచ్చటించిన కమిషనర్ హరి నారాయణ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని అకాంక్షించారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వైద్య పథకాలను మధురవాడ పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఈ ఆసుపత్రిద్వారా పొంద వచ్చునని తెలిపారు, అత్యాధునిక వైద్య పరికరాలతో సేవలంది స్తున్న గాయత్రీ ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని అభినందిం చారు. పేదలకు అవసరమైన వైద్యసేవలు తప్పనిసరిగా అందిం చాలని ఆసుపత్రి వర్గాలను కోరారు, ఈ సందర్భంగా గాయత్రీ ఆసుపత్రి వారు నిర్మించిన షార్ట్ ఫిలింను, మరియు కరపత్రాలను విడుదల చేసారు, కార్యక్రమంలో గాయత్రీ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. సోమరాజు, డీన్ డా.రామ్ మూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.టి.ఎస్.ప్రసాద్, డా.సత్య నారా యణరాజు, ఆసుపత్రి సిబ్బంది ,జీవీఎంసీ వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలో టీడీపీ నాయకులు చేరిక



భీమునిపట్నం : వైకాపా విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని భీమిలి వైకాపా సమ న్వయకర్త అవంతి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యా లయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భీమిలి లో అవినీతి రాజ్యమేలుతోందని అన్నారు. పేదవారికి రావలసిన ఇళ్ళు టీడీపీ నాయకుల గుప్పిట్లో ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పేరుతో అవినీతి జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం వైకాపా లో సుమారు వంద మంది చేరారు.ఇందులో టిడిపి సినియర్ నాయుకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొండా నర్సింహమూర్తి, మరడపాలెం కి చెందిన సినియర్ టిడిపి నాయుకులు గంగ శ్రీను, హరి తొ పాటు సుమారు వంద మంది వైకాపాలో చేరారు. ఈ సమావేశంలో పెద్దబాబు, యలమంచిలి. సూర్యనారయణ, ఎస్.కరుణాకర్ రెడ్డి, వెంపాడ.శ్రీనివాసరెడ్డి, హసిని కన్స్ట్రక్షన్ ఎం.డి. ఎ.వి. వర్మరాజు. అల్లిపిల్లి.నరసింగరావు, .మధునాయుడు, జీరు.వెంకటరెడ్డి. జీరు.సుజాత, కాసరపు.ఎల్లాజీ, ఆర్.ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 32, 33, 34, వార్డులలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర



విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గ0లో ప్రజల సమ స్యలను తెలుకొనేందుకు రావాలి జగన్ - కావాలి జగన్ అనే నినాదంతో వై కా పా సమన్వయ కర్త కె కె రాజు ఆధ్వ ర్యంలో చేపట్టిన పాదయాత్ర 4వరోజు గురువారం 33, 34, 32 వ వార్డు లలో గల గవర తాటిచెట్లపాలెం నుండి బయలుదేరి వెంకటేశ్వర కోలని, సంతోషిమాత గుడి, రజకులకొలని, రామచంద్ర నగర్, శ్రామిక నగర్, యలమంచిలి వారి వీధి, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో వరకు సాగింది. ఈ కార్యక్రమంలో నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ తో పాటు 33, 34, 32 అధ్యక్షులు దుప్పలపూడి శ్రీనివాస్, పైడి రమణ, కె. వి. బాబా మరియు ఆళ్ల శ్రీను, ఆళ్ల శివగణేష్, హరి పట్నాయక్, రాయుడు శ్రీను, బర్కత్ ఆలీ, గండి జ్యోతి, పద్మరెడ్డి, గంగా మహేష్, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ, నాయకులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దయెత్తున పాదయాత్రలో పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే..

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 20 అత్యంత కాలుష్యమయమైన నగరాల్లో పదిహేను మన దేశంలోనే ఉండటం ఆందోళనకరం. మన దేశంలో హర్యానాలోని (ఢిల్లీ శివారు) గురుగ్రామ్ మొదటిస్థానం లో ఉంటే, ఢిల్లీ పదకొండవ కాలుష్య నగరంగా నిలిచింది. ఢిల్లీలో జనజీవనం ఎంత దుర్భరంగా మారిందో చూస్తూనే ఉన్నాం. కానీ మన దేశంలోనే ఇతర నగరాల్లోని జనం కూడా స్వచ్ఛమైన గాలి దొరకక ఉక్కిరిబిక్కిరి కావడం బాధాకరం. ప్రమాదంలో మరణించిన వారిని లెక్కించవచ్చు. కానీ కాలుష్యం వల్ల ఆరోగ్యం క్షీణించి శుష్కించి మరణించేవారిని పరిగణించడం కష్టం. మన దేశంలో హానికర వాయువుల వల్ల 2017లో పది లక్షల మందికిపైగా మరణించారని ఒక అధ్యయనంలో వెల్లడైంది. కాలుష్యం వల్ల ప్రజలు సగటున 1.7 ఏండ్లు ముందుగా మరణిస్తున్నారని అంచనా. కాలుష్యం వల్ల మరణించే వారిలో సగం మంది డెబ్బయి ఏండ్ల లోపువారు. ప్రపంచవ్యాప్తంగా కాలుష్య నివారణ స్పృహ పెరిగిపోవడం, అంతర్జాతీయ ఒత్తిడులు మొదలైన అనేక కారణాల వల్ల మన దేశంలోనూ కొన్ని చర్యలు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమాన్ని చేపట్టింది. కొన్ని స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాల కోసం కేంద్రం మూడు వందల కోట్లు కేటాయించింది. కానీ ఈ పథకమూ విమర్శలకు తావిస్తున్నది. దేశవ్యాప్తం గా కాలుష్యం వెలువరిస్తున్న నగరాలు 139 ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో వీటన్నిటికీ స్థానం లేదనేది ప్రధాన విమర్శ. అయితే కేంద్రం కనీసం 102 నగరాలను మాత్రం ఈ పథకంలో చేర్చింది. అయితే దీని అమలుతీరు చూడవలసి ఉన్నది. కాలుష్యం చాలా దేశాలను పీడిస్తున్న సమస్య. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం ప్రజలు కాలుష్యభరితమైన గాలిని పీల్చుకుంటున్నారు. దీనివల్ల ఏటా డెబ్బయి లక్షల మంది మరణిస్తున్నారు. గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం- సంప న్న దేశాల్లో కాలుష్యం తగ్గుతూ ఉన్నది. కానీ పేద దేశాల్లో పరిస్థితి మరింత విషమిస్తున్నది. పేద దేశాల్లోని పేదల పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. ఇండ్లలో పొయ్యిల నుంచి వస్తున్న కాలుష్యం వల్ల మూడు వందల కోట్ల మంది మహిళలు, పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి వెళ్లడం వల్ల క్యాన్సర్‌తో పాటు పలు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి. ఇతర అనేక రోగాలకు దారితీస్తున్నది. అందువల్ల సాంకేతికాభివృద్ధి ఫలాలు పేద కుటుంబాలకు చేరకపోవడం కూడా ఆరోగ్యాలు దెబ్బతినడానికి కారణం. పూర్వం ప్రతి ప్రాంతం స్వయంపోషకంగా ఉండేది. స్థానిక సమాజాలు తమకు కావలసిన వస్తువులను తమ ప్రాంతంలో తయారుచేసుకునేవి. కానీ ఇప్పుడు అభివృద్ధి విధానాలు మారడం వస్తు రవాణా పెరిగింది. కాలుష్యాన్ని సృష్టించే ప్రధాన కారణాల్లో రవాణా రంగం ప్రధానమైనది. తీక్షణమైన వ్యవసాయ విధానం కూడా కాలుష్యకారకమని అంటున్నారు. గృహ నిర్మాణ తీరుతెన్నులు కూడా కాలుష్యానికి తోడ్పడుతున్నాయి. ఇటీవలి కాలంలో ప్లాస్టిక్ వినియోగంపై భారీ ప్రచారం సాగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేయడం మంచిదే. కానీ ప్లాస్టిక్ ఒక్కటే ప్రమాదకారి అనే ధోరణి సరికాదు. నగర జీవనంలో కాలుష్యకారక పోకడలు అనేకం ఉన్నాయి. అవన్నీ గుర్తించి స్వచ్ఛమైన పర్యావరణ అనుకూల విధానాలను రూపొందించుకోవాలె. భూగోళమంతా కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటే, తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా ఆర్టీసీ ప్రయాణికుల కోసం విద్యుత్‌తో నడిచే పన్నెండు మీటర్ల పొడవైన నలభై బస్సులను హైదరాబాద్ నగరంలో ప్రవేశ పెట్టడం హర్షణీయం. రెండవ దశలో మరో అరువై బస్సులను ప్రవేశపెడుతున్నది. విద్యుత్ వాహనాల వాడకం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్టీసీ ఇంధన వ్యయం తగ్గుతుంది. హరితహారం పథకం పేర భారీ ఎత్తున చెట్లు నాటడంపై కూడా శ్రద్ధ వహిస్తున్నది. పర్యావరణ పరిరక్షణకు, భూగోళ తాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వంతోపాటు ప్రజలు కూడా పరిపరివిధాల చర్యలను తీసుకోవాల్సి ఉన్నది. ప్రతి ఇంటికి ముందు వెనుక చెట్లు పెంచాలె. ఇండ్లు కట్టుకోవడం మొదలు ప్రతి అంశంలో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకోవాలె. భారీ ధనం వెచ్చించి విల్లాను కొనేవారు అన్ని సౌకర్యాల గురించి ఆలోచిస్తారు కానీ చుట్టూరా చెట్టు చేమను పెంచుతున్నామా లేదా అనేది ఆలోచించరు. మనిషి జీవనసరళి మొత్తంగా పర్యావరణ హితంగా మారాలె. సొంత వాహనాలను వాడే బదులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలె. స్థానిక ఉత్పత్తుల వాడకం వల్ల కూడా రవాణా భారం తగ్గుతుంది. పర్యావరణహితమైన అభివృద్ధి విధానాలను ప్రోత్సహించాలె. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులు తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెడతరు. విశాలమైన బంగళాలను సమకూర్చిపెడుతరు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే భూగోళంపై మానవాళి మనుగడే ఉండదు.

## జీరు పేటలో ఆత్మీయ సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం వై.సి.పి. సమన్వయ కర్త ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి పట్టణ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో జీరు పేటలో పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. వెంకట రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు లో నున్న పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిన అక్కరమాని విజయనిర్మలకి న్యాయం చేయాలని పట్టణ నాయకులు కోరుతున్నరని చెప్పారు. అలాగే అవంతి శ్రీనివాస్ పోటీ చెయ్యడం చంద్ర బాబు నాయుడు కి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయన్నరు ..బూత్ ఇంచార్జ్ ఉప్పాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్నది రాజన్న రాజ్యం అన్నారు.. అవంతి శ్రీనివాస్ మాట్లాడతూ ఇప్పటవరకు సేవలు చేసిన విజయనిర్మల కి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జగనన్న దృష్టిలోనే విజయ నిర్మల మీద ఒక చెల్లెమ్మ అన్న అభిప్రాయం వుందని అన్నారు.. రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్యి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అవంతి శ్రీనివాస్ రావడం జగనన్న కు రాష్ట్ర స్థాయిలో కొన్ని లక్షల ఓట్లు పెరుగుతాయని .లోకేష్ కాదు చంద్ర బాబు నాయుడు పోటీ చేసిన అవంతి గెలుపు ఖాయమన్నరు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెద్దబాబుజిల్లా నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి , వేంపాడ శ్రీనివాస రెడ్డి ,భాస్కర రెడ్డి, సరగడ రఘు రెడ్డి,చిల్ల గణేష్ రెడ్డి,కాసరప యల్లాజి ,ఎస్ఎస్,శివరా మకృష్ణ పట్టణ, కమిటీ నాయకులు జీరు సుజాత వాసు పల్లి ఎ ల్లా జి బి. హరికిరణ్ రెడ్డి. పిన్నింటి యర్రయ్య రెడ్డి, పందిరి, మారుపల్లి రాము,ఆర్. ప్రభాకర్ నాయుడు,శేఖర్ రెడ్డి, వెంపాడ రమణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## 86వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67, 68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూ సేకరణ చేయాలనే డిమాండ్తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు లక్ష్మీవారం నాటికి 86 వ రోజుకు చేరు కున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లా డుతూ రైతుల విషయంలో ఇంత దారుణంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని ఇంత వరకు చూడలేదన్నారు. రైతుల న్యాయ మైన డిమాండ్ ను తీర్చకపోతే ఇక ప్రభుత్వం ఉండి మాత్రం ఏం ప్రయోజనం ఉందని ప్రశ్నించారు.

ప్రభు త్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, సురభి హరీష్, దాడి పరదేశి నాయుడు, పాము పైడి రాజు, కోరుకొండ సురేష్, కోరు కొండ జగదీష్, కాకినాడ రాజేష్, ఐనాల నాయుడు, శ్యామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## 63వ వార్డులో ఇంటింటా జనసేన పార్టీ పాదయాత్ర



గాజువాక : గాజువాక జనసేన నాయకులు దోడ్డపురెడ్డి మంగరాజు గారి అధ్వర్యంలో ఘనంగా 63 వ వార్డు కణితి వంటిల్లు రోడ్ నుండి కైలాష్ నగర్ ఏరియా లో జనసేన కుటుంబం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా గాజువాక జనసేన నాయ కులు ప్రప్రధమ శాసన సభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా కైలాష్ నగర్ లో జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసు గుర్తు ప్రచార కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. అనంతరం పాదయాత్ర చేసి ప్రతీ ఇంటి ఇంటికి తిరిగి వారిని కలిసి వారికి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేయించి వారిని జనసేన కుటుం బములో చేరే విధముగా మరియు జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజుగ్లాసును ప్రతీ ఒక్కరికి తెలియజేసి ప్రతి ఇంటికి మన ఎన్నికల గుర్తు కనిపించే విధముగా కరపత్రాలను అతికించి జనసేన పార్టీ సిద్ధాంతాలను, మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలను కరపత్రాల ద్వారా వివరించి అందరికీ తెలియజేయడం జరిగింది. కోలనీ ప్రజలతో చింతలపూడి మాట్లాడుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకొని జనసేన పార్టీ ప్రతి సమస్య పై పొరాడి ప్రజలకు మేలు చేసే విధంగా సమస్య పరిష్కారం చేస్తుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పోలరౌతు వెంకట రమణ , డ్విఆర్ చందు, కిల్లాని నాయుడు, కర్రి శ్రీకాంత్, ములకలపల్లి వంశీ, రాజేష్, కాండ్రేగుల అశోక్ కుమార్, కారుమూరి పవన్, కారుమూరి సాయి, కణితి ప్రభాకర్, రాజు, సునిల్, సాయి, మధు, హరి, కదిరపు సాయి, లక్ష్మణ్, దుర్గ, కాకి మధు, తాండ్రంగి త్రినాధరావు, యాదగిరి ప్రసాద్, పెతకంశెట్టి నాయుడు, శేషు, వాసు, రాజు వీర మహిళ కడవల ఉమ మరియు మహిళలు, గ్రామ పెద్దలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్ఎన్ సేవా ట్రస్టు సభ్యుడు జగన్నాథం మృతి

చీడికాడ : జగ్గునాయుడుగా పిలవబడే జీఎస్ఎన్ సేవా ట్రస్టు సభ్యులు గేదెల జగన్నాథం గుండెనొప్పితో అకస్మాత్తుగా చనిపోయారు. ఆయన మరణంతో ఖండివరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జిఎస్ఎన్ సేవా ట్రస్టు సభ్యులే కాకుండా బీజేపీ పార్టీలో కీలక పాత్ర పోషించారు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల్లో జీఎస్ఎన్ సేవా ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తన వెంటే అన్ని విషయాలలో చురుకుగా పాల్గొంటూ ఆత్మీయుడుగా పలు విధాలుగా సలహాలు ఇచ్చిన జగ్గునాయుడు మృతి చెందడంపై జీఎస్ఎన్ సేవా ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు కన్నీరుమున్నీరుగా విలపించారు. జగ్గునాయుడుగా పిలవబడుతూ మూడు రోజుల క్రితం వేచలం గ్రామంలో పౌరాణిక నాటకంలో నారదుడు పాత్ర పోషించి గ్రామస్తులను ఆకట్టుకున్నారని, జగ్గునాయుడు కుటుంబానికి మాడుగులకు చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కళాకారులు జగన్నాథం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ మరియు వాక్ హార్డ్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో శ్రీహరిపురం జీవీఎంసీ కమ్యూనిటీ హాల్ గుల్లపాలెం నందు గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరానికి హెచ్ హెచ్ పి సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ టెక్నికల్ బాలగంగాధరన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య పరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోజు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ వైద్య శిబిరంలో దంత వైద్యులు స్త్రీ వ్యాధి నిపుణులను నేత్ర వైద్య నిపుణులు మరియు ఎముకల వ్యాధి నిపుణులు సేవలందించారని ఈ వైద్య శిబిరంలో లో సుమారు 500 మందికి వైద్యం అందించి తగు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అధికారులు అన్నారు ఈ వైద్య శిబిరంలో హెచ్ పి సి ఎల్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ నారిశెట్టి రాజారావు

డి జీ యమ్ హెచ్ ఆర్ అప్పారావు బి వి రావు చీఫ్ మేనేజర్ పి ఆర్ శర్మ మేనేజర్ కాళీ హెచ్ పీసీఎల్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు విశ్వనాథ్ సెక్యూరిటీ ఎమ్ మ్ నాయుడు వాక్ హార్డ్ ఫౌండేషన్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీఈపిడిసిఎల్ అధికారులతో అజయ్ జైన్ సమీక్ష

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో జరుగుతున్న ప్రాజెక్టులపై ఏపీఈపిడిసిఎల్ అధికారులతో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవలసిందిగా ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో 100% విద్యుద్దీకరణ సాధించినప్పటికి డి.డి.జి ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్రాజెక్ట్ స్థానంలో అవసరమైన చోట గ్రిడ్‌కు అనుసంధానించవలసినదిగా ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను విదుదల చేయాలన్నారు. బి.ఎల్.డి.సి పంపుసెట్ల పనితీరును పూర్తిగా సమీక్షించి వీటిని మిగిలిన చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతాలలో విద్యుత్ లైన్లతో ఉన్న పాత స్తంభాల స్థానంలో స్పన్ పోల్స్‌ను ఏర్పాటు చేసి తుఫాన్లను తట్టుకొనే సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యుత్ వాహనాలను ప్రతి ఒక్కరూ వినియోగించాలన్నారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లలో విరివిగా ఏర్పాటు చేయాలన్నారు. వినియోగదారుల సంతృప్తి స్థాయి ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 83% ఉందని దానిని మెరుగు పరచుకొనేందుకు మరింత కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఈపిడిసిఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రాజబాపయ్య, డైరెక్టర్లు టి.వి.యస్. చంద్రశేఖర్, బొడ్డు శేషుకుమార్, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డీఈలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు పక్రియలో 111 మందిపై క్రిమినల్ కేసులు

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం లో అన్ లైన్ లో పేర్లను తొలగించాలని దరఖాస్తులు చేసిన సుమారు వంద పై క్రిమినల్ కేసులు పెట్టామని భీమిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని బాలా త్రిపుర సుందరి తెలిపారు.గురువారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ భీమిలి మండలం లోని 251 మంది పేర్లను తొలగించమని 13 మంది ,ఆనందపురం లో 644 మంది పేర్లను తోగించమని 21 మంది, పద్మనాభం మండలంలో 16 వందల మంది పేర్లను తొలగించాలని 36 మంది, అలాగే విశాఖ రూరల్ లో 1084 మంది ఓటర్ల పేర్లను తొలగించాలని 41 మంది అన్ లైన్ లో దరఖాస్తులు చేసారని ఆమె తెలిపారు. మొత్తం 3579 పేర్లు తొలగింపుకు ప్రయత్నంచేసినట్టు నిర్ధారణ అయిందని అన్నారు. నమోదు అయిన అర్హత గల ఓటర్లు వోటు హక్కు వుంటా దని ఎవరు చెప్పింది నమ్మవద్ద అని ఆమె అన్నారు. వోటర్ చేర్పులు క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి సిబ్బందికి సూచనలు చేసామని ఆమె తెలిపారు.

## మార్పు కుటుంబాల నుంచే మొదలు కావాలి



విజయనగరం : ఘనంగా "స్ఫూర్తి" అవార్డుల ప్రదానోత్సవం - విశాఖ రేంజ్ డి.ఐ.జి. జి. పాలరాజు,

మార్పు అన్నది తమ కుటుంబం నుండే ప్రారంభం కావాలని, పిల్లలను పెంచడంలో ఆడ, మగ తారతమ్యాలను చూపొ ద్దనివిశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. జి. పాలరాజు అన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆనందగజపతి కళాక్షేత్రంలో "జయహొ మహిళ" కార్యక్రమంను నిర్వహించి, ఒడిదొడుకులకుఎదురుగా తమ కుటుంబాలకు, ఇతరలను స్ఫూర్తిగా నిలిచిన వివిధ రంగాల మహిళలకు "స్ఫూర్తి" అవార్డులప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళగా జన్మించడమే మహిళలసాధించిన మొట్టమొదటి విజయంగా మారిందన్నారు. పుట్టబోయేది ఆడపిల్ల అని తెలిసి, గర్భంలోనే వారిని తుంచేయడం దురదృష్టకరమన్నారు. ఇంజనీరింగు, మెడికల్ కళాశాలలో విద్యార్థినుల సంఖ్య విద్యార్థులతో సమానంగా, కొన్ని చోట్ల వారికంటే ఎక్కువగాను ఉండడం శుభపరిణామన్నారు. ఎటువంటి వివక్షను మహిళలుగా తాము ఎదుర్కొన్నారో అటువంటి వివక్షను వారి పిల్లలుఎదుర్కొనకుండా చూడాలని, అటువంటప్పుడే మార్పు సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ - క్రింది స్థాయిలో ఎంతోమంది విధి వంచిత మహిళలుఎటువంటి ఆధారం లేకుండా ఎంతో ధైర్యంతో తమ జీవిత పోరాటాన్ని కొనసాగించి, తమ కాళ్ళ మీద తామునిలబడుతూ, తమపై ఆధారపడేవారి భవిష్యత్తుకు కూడా కృషి చేసి నేడు విజేతలుగా నిలిచారన్నారు. ఇటువంటి మహిళలను గుర్తించి, వారికి "స్ఫూర్తి" అవార్డులను ప్రదానం చేయడం చాలా గొప్ప విషయమన్నారు. అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు మాట్లాడుతూ సాంకేతికత పేరుతో మహిళలు, విద్యార్థినులుసెల్‌ఫోనులు, కంప్యూటర్లుకు అంకితమవుతూ, తెలిసీ తెలియన వయస్సులో ప్రేమ పేరుతో వంచనలకు గురవుతున్నారన్నారు. అవసరంకు మించి సాంకేతిక వినియోగం అనర్థదాయకం అని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు.ఒఎస్‌డి జె. రామ్మోహన రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంభనం సాధించినపుడే స్వేచ్ఛగా వ్యవహరించగలరన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం కేవలం చదువులతోనే సాధ్యమవుతుందన్నారు. బొబ్బిలి ఎఎస్పీ గౌతమీ శాలీ మాట్లాడుతూ మహిళల భద్రతకు మహిళ రక్షక్ బృందాలను డిఐజి ఏర్పాటు చేయడంతో మంచి మార్గాన్ని ఏర్పరిచారన్నారు. మహిళా రక్షక్‌కు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందని,మహిళ రక్షక్ కార్యక్రమాల నిర్వహించి, మహిళలకు చట్టాల పట్ల అవగాహన కలిగించినందుకు జిల్లాకు స్కాచ్ అవార్డు వచ్చిందన్నారు. ప్రతీ మహిళ మరో మహిళకు అండగా నిలవడం బాధ్యతగా గుర్తించినపుడే మహిళలకుమరింతగా రాణించగలరన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పద్మావతి, ఎం.ఆర్.పి.జి. కాలేజ్ ప్రొఫెసరు డా॥ సారా కుమారీ, కంట్రోల్ రూం సిఐ సుభద్రమ్మ, ప్రొఫెసరు వర్షిణి, ప్రొఫెసరు జ్యోతి, డిఎం అండ్ హెచ్ఒ డా॥ విజయలక్ష్మి, జిల్లా ఆడిటర్, మహిళాహెచ్‌సి లావణ్య, పబ్లిక్ ప్రాసిక్యూటరుజయలక్ష్మి, ఎపిపి ఎం. మాధవి, డిటిసి బి. కృష్ణవేణి, విద్యార్థిని మౌనిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రసంగించి, మహిళల స్ఫూర్తిని తమ సందేశాలతో తెలిపారు. అనంతరం, వివిధ రంగాలలో బ్రతుకు పోరాటాలు చేసి, తమ కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు కృషి చేసిన క్రింది స్థాయి మహిళలకు, ఇతరులకు ఆదర్శవంతంగానిలిచిన మహిళలకు"స్ఫూర్తి" అవార్డులను, జ్ఞాపి కలనువిశాఖ రేంజ్ డిఐజి జి. పాలరాజు, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌లు ప్రదానం చేసారు. ద్రోణ కన్సల్టెన్సీ అధినేత సురేష్ బేతా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎందుకు నిర్వహిస్తున్నది,మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన లఘు చిత్రాలను, పవర్ పాయింట్ ప్రదర్శనతో వివరింపగా, ఆహ్వానితులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహనరావు, డిఎం అండ్ హెచ్ఒ డా॥ విజయలక్ష్మి, డిటిసి బి. కృష్ణవేణి, పార్వతీపురం ఎఎస్పీ గౌతమీ శాలీ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు పద్మావతి, జిల్లా ఆడిటర్, ప్రొఫెసర్లు సారా కుమారీ, వర్షిణి, జ్యోతి, పబ్లిక్ ప్రాసిక్యూటరు జయలక్ష్మి, మాధవి, డిఎస్పీలు పెంటారావు,డి.సూర్య శ్రావణ్ కుమార్, జె. పాపారావు, ఎల్. శేషాద్రి, ఎం. శ్రీనివాసరావు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు క్లయిములకు తప్పదు చర్య: జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి

విజయనగరం: జిల్లాలో గుర్త తెలియని కొందరు ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లు తొలగించేందుకు మూకుమ్మడి ఫారం -7 క్లైములు ఆన్‌లైన్ చేస్తున్నారని వాటి ఆధారంగా పేర్లు తొలగించబడవని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎం.హరిజవహర్‌లాల్ స్పష్టం చేశారు. ఓటరు పేరు తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు గానీ, రిటర్నింగ్ అధికారికి గానీ, తహసిల్దారుకు గానీ లేదని అన్నారు. చనిపోయిన, లేదా శాశ్వత వలసపోయిన వారి వివరాలు కూడా ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని తెలిపారు. పొరపాటున ఓటరు నమోదు కాకపోతే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఓటర్ల తొలగింపునకు వ్యక్తిగతంగా 5538 క్లయిములు ఆన్‌లైన్ ద్వారా 27,460 వచ్చాయని, పేర్కొన్నారు. కురపాం నుండి మొత్తం 3595, పార్వతీపురం నుండి 459, సాలూరు నుండి 3613, బొబ్బిలి 6,488, చీనురుపల్లి 8,539, గజపతినగరం 1934, నెల్లిమర్ల 2,266 విజయనగరం 677, ఎస్.కోట 5,427 వచ్చాయని తెలిపారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## ముందడుగు ప్రజాపార్టీ అభ్యర్థి బలరాముడు

ఎస్.రాయవరం : గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ముందడుగు ప్రజాపార్టీ పాయకరావుపేట నియోజకవర్గ అభ్యర్థి పిల్లి బలరాముడు అన్నారు. మండలంలో లింగరాజుపాలెం, వేమగిరి, జె.వి.పాలెం, పెదగుమ్ములూరు, రేవుపోలవరం, వమ్మవరం తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. పంచాయితీల్లో సమస్యల అధికంగా వున్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలను అధికారుల దృష్టి తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎంపీడీవో విజయ్‌థామస్‌కు వినతిపత్రం అందజేశారు.

# తాగునీటి వినియోగంపై అవగాహన

చీడికాడ : తాగునీటి వినియోగంపై ఇఒపిఆర్‌డి బి.చైతన్య మండలంలోని దండి సురవరం గ్రామంలో మహిళ లకు అవగాహన కల్పించారు. వారితో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పైపుల ద్వారా సరఫరా అయ్యే నీటిని నేరుగా వాడుకోవాలన్నారు. మోటార్ల ద్వారా నీటిని తోడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఇళ్లలోకి మోటార్ల ద్వారా నీటిని తోడటంతో దిగువనున్న వారికి తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు ప్లాస్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ గీతాంజలి పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

చీడికాడ : మండలంలోని నేతవానిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త వియ్యపు శ్రీనివాసరావు తన 50 మంది కార్యకర్తలతో చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి సిద్ధాంతాలు నచ్చక తిరిగి తన సొంత గూటికి చేరానని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపిపి బత్తుల తాతయ్యబాబు, వియ్యపు అప్పారావు, టిడిపి అధ్యక్షులు సుంకర సూరిబాబు పాల్గొన్నారు.

# 10కి.మీ క్రాస్ కంట్రీ పరుగు పోటీలను ప్రారంభించిన ఐజి

భీమునిపట్నం : అఖిల భారత పోలీస్ క్రీడల్లో భాగంగా గురువారంచేపలుప్పాడ పంచాయతీ, చొక్కవానిపాలెం 10కి.మీ క్రాస్ కంట్రీ పరుగు పోటీలను ఐ.జి వేణుగోపాలరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి సి.ఐ వెంకటనారాయణ, ఎస్.ఐ శ్రీనివాసరావు, భీమిలి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఎక్స్ సర్వీస్‌మెన్ ఎంఎసిహెచ్‌బిఎస్

# జనరల్ బాడీ సమావేశం

విశాఖపట్నం : ఈనెల 10వతేదీన (ఆదివారం) ఎక్స్‌సర్వీస్‌మెన్ మ్యూచవలీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఎన్.శివశంకరరావు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు బిహెచ్ఇఎల్ హెచ్‌పివిపి ఆసుపత్రి వెనుక వున్న కమ్యూనిటీ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ హాజరవుతున్నారని, సభ్యులు తప్పనిసరిగా జనరల్ బాడీ సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి సిహెచ్.మోహనరావు పాల్గొన్నారు.

# దీవిస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ క్యాంపు

భీమునిపట్నం : భీమిలి మండల తూడెం, బసవవానిపాలెం లో వున్న జెడ్పీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు దీవిస్ కంపిని ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇందులో సుమారు 225 మంది విద్యార్థులను డాక్టర్ సునీల్ కుమార్ , హెచ్.ఇ.ఓ శ్రీనివాసరావు ఎ.ఎన్.ఎం లక్ష్మిలు విద్యార్థులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో దీవిస్ కంపిని సిబ్బంది ఇ.ఎస్.నాగరాజు,జే,వి మోహన రావు,స్కూల్ హెచ్.ఎం లు ఎం.సూర్యనారాయణ,కిషోర్ కుమార్ లు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

# భారీ ర్యాలీ



యలమంచిలి : లైన్‌కొత్తూరులో గల వెలుగు కార్యాలయం నందు గ్రామ సంఘం సి.ఎలతో సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో ర్యాలీ చెయ్యాలని, పసుపుకుంకుమా 3500 చెక్కులు బ్యాంకులో డిపోజిట్ చేసుకొని సోమవారం నుండి బ్యాంకుల నుండి డబ్బులు తీసుకోవాలని తెలియచేశారు. మరియు ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలులతో ముఖాముఖీ కార్యక్రమం చూడ్డానికి ప్రతి పంచాయతీలలో టి.వి ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి.సిలు ప్రకాశ్, నూకరాజు, రాజు పాల్గొన్నారు.

# వేలం వేసిన భీమిలి జోనల్ ఏరియాల్లో గుత్త ఆస్తులు

భీమునిపట్నం : భీమునిపట్నం జోనల్ ఏరియాలో ఉన్న గుత్త ఆస్తులను స్థానిక జోనల్ కార్యాలయంలో వేలం వేసారు. సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలం పాటలో 10మంది పాల్గొన్నారు. కాగా తగరపువలస, చిట్టివలస రోడ్డు మార్జిన్ చిల్ల కళావతి గతంలో 5లక్షల90వేలకు పాడగా ఇప్పుడు 9లక్షల రూపాయలకు పాడుకుంది. అదేవిధంగా భీమునిపట్నం రోడ్డు మార్జిన్ ను భీమిలి కి చెందిన కనకల అప్పయ్యమ్మగతంలో 3లక్షల50వేలకు పాడగా ఇప్పుడు 3లక్షల55వేలకు పాడుకుని దక్కించుకున్నారు.

# తెలుగుదేశం పార్టీ అధికార దాహం

ములగాడ: ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులు మోసగిస్తున్నారని మళ్ళ విజయప్రసాద్ మండి పడ్డారు జీవీఎంసీ మల్కాపురం 48 వ వార్డు పరిధిలోగల ప్రకాష్ నగర్ కోడలి వద్ద వైకాపా నాయకులు గురువారం ఉదయం ఏర్పాటు చేసిన నిరసన ర్యాలీలు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసి రాష్ట్ర ప్రజలను 5 సంవత్సరాల నుండి మోసం చేస్తుందని డేటా విషయంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల పూర్తి వివరాలతో ఉన్న విషయాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ఈ డేటా విషయంలో వైయస్సార్ పార్టీ పై బురద జల్లడం సరికాదని ఇలాంటి దురాగతాలు చేయడం తెలుగుదేశం పార్టీకే దక్కిందని నిజాయితీగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే సత్తా లేక ఓటమి పాలు అవుతారని భయంతో ఇటువంటి తప్పుడు దుర్మార్గాలు చేపడుతున్నారని ఆయన ఆవేశపూరితంగా అన్నారు అనంతరం ప్రకాష్ నగర్ నుండి మల్కాపురం పోలీస్ స్టేషన్ వరకు చేరుకున్న ఈ ర్యాలీ అక్కడ కొంతసేపు వైయస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ ఓట్ల తొలగింపు మా ప్రమేయం లేదని మాపై తెలుగుదేశం నాయకులు తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని రాబోవు ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాక తప్పదని తెలుగుదేశానికీ తగిన గుణపాఠం చెబుతామని పలువురు నాయకులు అన్నారు ఈ ర్యాలీలో వై ఎస్ ఆర్ సి పి వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి వాసు నాగేశ్వరరావు శరగడం పత్నీ రావు కొల్లి నూకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతం'వర్సిటి అంతర్ కళాశాలల

# క్రీడా పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 10వ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గీతం స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలకు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరుల నుంచి దాదాపు 500 మంది క్రీడాకారులు ఈ నెల 9వ తేది వరకు జరగనున్న వివిధ పోటీలలో పాల్గొననున్నారు.

పోటీలను ఇన్ చార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు, ప్రొఫెసర్ అనితారావు, ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ షీలా, డాక్టర్ ఎస్.కనకలక్ష్మి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు, సహాయ డైరక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత, బీసీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలి



ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న దృశ్యం

రోలుగుంట : రోలుగుంట మండల కేంద్రంలో గత పది రోజుల నుండి నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మంచినీరు సమస్య పరిష్కారం చేయకపోతే ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు సాపిరెడ్డి నారాయణ మూర్తి, పి.ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న దళితులు గత 10 రోజులుగా నీటి కోసం పంచాయతీ కేంద్రంలో ఉన్న నీటి కోసం వెళుతున్నారన్నారు. వేసవి కాలం రాకముందు మండల కేంద్రంలో నీరు కోసం అనేక ఇబ్బందులు తలెత్తాయన్నారు. పంచాయతీకి తక్షణమే ట్యాంకర్ ద్వారా మంచినీరు సరఫరా చేయాలని, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మంచినీరు కుళాయి వేస్తే సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. దీనికి తోడు పేదలు, దళితులు, పనులకి వెళ్లకుండా నీరు కోసం ఒక పనికి కాపలా కాయాల్సి ఉందన్నారు. తక్షణమే మంచినీరు సమస్య తీర్చాలని లేకుంటే నెల 11వ తేదీన ఆందోళన చేస్తామని హెచ్చరించాఉ. ఈ కార్యక్రమంలో మహిళలు దూరపు ఈశ్వరమ్మ, వారా సత్యవతి పాల్గొన్నారు.

# శ్మశానవాటిక స్థలం ఆక్రమణలో అధికారులు వాటా ఎంత?



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో ఉప్పకాలువ వద్ద శ్మశాన వాటిక స్థలం ఆక్రమణకు సంబంధించి అధికారులు వాటా ఎంత అనేది ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళితే...

కాట్రేనికోన ఉప్పకాలువ వద్ద కొందరు అనధికారికంగా లేఅవుట్లు వేసి కాలువగట్టుకు ఆనుకుని ఉన్న శ్మశానవాటిక స్థలాన్ని అక్రమార్కులు అక్రమించున్నారు. దీనిపై స్పందించవల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈవిషయమై అధికారులు వివరణ కోరగా రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అనంతరం సంబంధం లేని కారణాలు చెప్తున్నారు తప్ప ఆక్రమణలు ఏమాత్రం తొలగించలేదు. అక్రమార్కులు స్థంబాలు పాతి శ్మశాన వాటికకు ఎవరూ వెళ్లకుండా ఆక్రమించుకున్నారు. ఈ ఆక్రమణ విషయం లో అధికారులు తీరు చూస్తుంటే వీరి అసమర్థత అర్థం అవుతుంది. అధికారులు సంబందం లేని కారణాలు చెప్పి తప్పించుకోకుండా ఈవిషయమై పోలీసు కేసు పెట్టి ఉంటే స్థలం అక్రమణకు గురికాకుండా ఉండేది.

కానీ అధికారులు ఇప్పటి వరకు స్థలాన్ని ఖాళీ చేయించలేకపోయారు. అధికారుల తీరుపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శ్మశాన వాటిక స్థలం ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలని, ప్రజలు శ్మశాన వాటికకు వెళ్లేందుకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కల్యాణ మండపాల నిర్వహణ వేలాన్ని అడ్డుకున్న ప్రజలు

**- కల్యాణ మండపాల నిర్వహణ జీవీఎంసీ నిర్వహించాలని కోరుతూ కార్యలయం ఆవరణలో బైఠాయించిన స్థానిక ప్రజలు**

**- అందోళన నడుమ వేలం నిర్వహించిన జీవీఎంసీ అధికారులు**





కంచరపాలెం : జివియంసిజోన్ -4 కార్యలయంలో గురువారం ఉదయం నిర్వహించిన కల్యాణ మండపాల నిర్వహణ వేలాన్ని స్థానికులు అడ్డుకున్నారు. ఈ మేరకు జీవీఎంసీ పరిది 32 వ వార్డు వద్దనున్న అబ్దుల్ కలాం షాదీ కాన, 39 వ వార్డు మధవస్వామి కల్యాణ మండపాల నిర్వహణ జీవీఎంసీ అధికారులే నిర్వహించాలని నినాదాలు చేస్తూ కార్యలయం ఆవరణలో బైటాయించారు. దీంతో జోన్ -4 కార్యలయం వద్ద గందరగోళ పరిస్థితి నెలకుంది.ఈ సందర్బంగా వారు మాట్లడుతూ జీవీఎంసీ కల్యాణ మండ పాలు జీవీఎంసీ వారే నిర్వహిస్తే సామాన్యులకు అందుబాటు ఉంటుందని అదే కల్యాణ మండపాల నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే వారికి నచ్చిన విదంగా వ్యవ హరి స్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు కల్యాణ మండ పాల నిర్వహణ బాధ్యత అప్పగించడం వలన వంట సామగ్రి , కుర్చిలు తదితర సామాగ్రి వారివద్ద నే తీసుకోవాలని నిబందనలు విధిస్తా రన్నారు. దీంతో సామాన్య ప్రజలు కల్యాణ మండపాలు అద్దెకి తీసుకోలేని పరిస్థితి నెలకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. విప్పటికైనా కల్యాణ మండపాల వేలం నిలుపుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకుముందు పి.వర్రపసాద్, ఎస్ .రామకృష్ణ, హబీద్, కే.వి బాబా తదితరులు జీవీఎంసీ జోన్ -4 కమిషనరు ఎస్.రమణ మూర్తి ని కలసి వినతి పత్రం సమర్పించారు. అయితే వేలం పాటకు ముందుగా నోటిఫికేషన్ విడుదల చేయడంతో అందోళన నడుమ జీవీఎంసీ అధికారులు వేలం నిర్వహించారు.

# 39వ వార్డు ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేయూత

**మృతి చెందిన రెళ్ళ సన్యాసిరావు కుటుంబానికి కె.కె.రాజు రూ.5,000లు ఆర్థిక సహాయం అందజేత**



మాధవధార : 39వవార్డు గాంధీనగర్ ప్రాంతానికి చెందిన రెళ్ళ సన్యాసిరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి చేయూతనివ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు ఆర్థికదర్భంగా 39వవార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పప్పల సునీత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 39వవార్డు ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 39వవార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దమయంతి, మాలతి, రత్నం, పైడి శ్రీనువాసురావు, శరత్, వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**

**O.S.564/2018**

**Between :**
**1.Smt. Nandigam Syamala, W/o. N. Anand**
**2. Sri Nandigam Aruna Reddy, S/o. N. Syamala** ...Plaintiffs
**And**
**Smt. Medapati Jaya Padma** ...Defendant

To,

**NOTICE**

**THE DEFENDANT :**
Smt. Medapati Jaya Padma,
W/o. M. Satyanarayana Reddy,
Hindu, aged 55 years, R/at.D.No. 26-3-44,
T.F.403, 3rd Floor, Kauishka Heights,
Near Mallayyapalem, Madhurawada, Visakhapatnam.

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you for recovery of mortgage suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **26-03-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-03-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**SUNKARA (M) PADMAJA**
**N. TARAKESWARA RAO**
**Advocates**
**Visakhapatnam.**
**Cell: 9989721878**

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.180/2018**

**Between:**
**Sri Giduthuri Vasudeva Rao** ...Plaintiff
**And**
**Sri Koneti Pradeep Kumar & another** ...Defendants

**SUIT SUMMON**

To,
**DEFENDANTS :**
**D-1:** Sri Koneti Pradeep Kumar, S/o.Atchuta Rao, Hindu, aged about 35 years, R/at. D.No.49-35-21, NGGO's Colony, Akkayyapalem, Visakhapatnam-16
**D-2:** Sri Godagala Raghu, S/o. Ramadas, Hindu, aged about 57 years, R/at. D.No. 49-35-25, NGGO's Colony, Akkayyapalem, Visakhapatnam-16

Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of Rs.10.00,800/- with interest and costs. Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer to all material questions relating to the above suit on **29-03-2019 at 10:30 A.M** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**(By Order of the Hon'ble Court)**

**ADAPA VENKATESWARA RAO**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell: 9441206458**

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM.**

**A.O.R.4/2006**

**Between:**
**The Assistant Commissioner of Central Excise & Customs, Nellore.** ...Appellant
**And:**
**1. M/s. Plant Protection Products Pvt.Ltd.**
**2.Union Bank of India, Nellore** ...Respondents

**SUMMON/NOTICE**

**To**
**M/s. Plant Protection Ltd., rep.by its managing Director Sri.V.Radha Krishna Having its Regd. Office at 15-7-17, Rajiv Gandhi Road, Nellore Dist. Andhra Pradesh.**
**...Respondent No.1**

Please take notice that the above named Appellant filed the A.O.R.4/2006 against the respondents and the said A.O.R.4/2006, stands posted to **15-03-2019 at 10:30 A.M.,** for your appearance/notice, counter and disposal before the Honourable Debts Recovery Tribunal Visakhapatnam either in person or through an Advocate to answer all material questions relating to the above proceedings. In default of appearance on that day the matter will be decided on merits in your absence.

**Smt.D.Venkata Lakshmi Arrabolu**
Station : Visakhapatnam **Central Excise**
Date : 20-02-2019 **Advocate**
**Visakhapatnam.**

# మరిడిమాంబ సన్నిధిలో సీతారాం



అనకాపల్లి : పట్టణంలోని విజయరామరాజుపేటలో వేంచేసియున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారిని గురువారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనసేన నాయకుడు గల్లా వినోద్, ఆలయ కమిటీ నిర్వాహకులు సీతారాంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశి నాయుడు, శ్యామ్ లాల్,సిహెచ్. భాను, ఐనాల నాయుడు, జ్యోతుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆరిలోవ పరిధిలో ఆపరేషన్ కాలనీలో రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మరియు మాజీ నగర అధ్యక్షుడు శ్రీనివాస్ వంశీకృష్ణ , పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో నవరత్నాలు కరపత్రాలను స్థానిక ప్రజలుకు అందజేస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానిక ఎంఎల్ఏ ఆరిలోవలో సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన మందు వ్యాపారం విస్తృతంగా విస్తరింపచేసారని తద్వారా ప్రజలు జీవితాలు రోడ్డుపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ నవరత్నాలు ద్వారా ప్రతి ఇంటికి లబ్ది పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బూత్ కమిటీతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుగర్భంలో చెత్తనుండి
# సంపద కేంద్రం



అచ్యుతాపురం : చెరువు, గెడ్డపొరంబోకులలో నిర్మాణాలు చేపట్టరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అధికారులు పట్టించుకోవడంలేదు .మండల కేంద్రమైన అచ్యుతాపురానికి కూతవేటు దూరంలో ఉన్న దుప్పితూరు రెవెన్యూ పరిదిలో గల చెరువుగర్భంలో చెత్తనుండి సంపద కేంద్రానికి అధికారులు అనుమతులిచ్చారు .సర్వే నెంబర్ 489 కిత్తబంధ చెరువు 6 .14 ఎకరాలు గల ఈ చెరువులో చెత్తనుండి సంపద కేంద్రాన్ని నిర్మించారు .చెరువులకు ,గెడ్డపొరంబోకుల కింద ఆయకట్టు ఉన్నా లేకపోయినా నిర్మాణాలు చేపట్టరాదని కోర్టు ఆదేశాలును అదికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఓటర్ల జాబితా సవరణపై
# క్షేత్ర స్థాయి పరిశీలన జరగాలి



కాకినాడ : వీడియోకాన్ఫరెన్స్‌లో కలక్టరు కార్తి కేయమిశ్రా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జిల్లాలోని వివిధ నియో జక వర్గాల ఎలక్టోరల్ అధికారు లకు వచ్చిన క్లెయిమ్‌లను, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టరు కార్తి కేయమిశ్రా ఆదేశించారు.

గురువారం కాకినాడ కలక్టరేట్ నుండి వివిధ నియోజకవర్గాల రిటర్నింగు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని, ఈమేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నాలుగు రోజులు ఈ ధరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలక్టరు సూచించారు. జిల్లాలో పట్టభద్రుల నియోజక వర్గ నామినేషన్ల ఉపసంహరణ గడువు శుక్రవారంతో ముగుయ నున్నందున శనివారం నుండి జిల్లాలోని ఆయా డివిజన్లలోని నియోజక వర్గాల వారీగా సంబంధిత తాహసిల్దార్లు, పోలీస్ స్టేషన్ హౌస్ అధికార్లతో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా శనివారం కాకినాడ డివిజన్‌లోని నియోజకవర్గాలను సమీక్షిస్తామని కలక్టరు తెలిపారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనలను పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు కలక్టరు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున, జెసి-2 సి.హెచ్.సత్తి బాబు, డిఆర్ ఓ ఎం.వి.గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకతోట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



డాబా గార్డెన్స్ : ఇసుకతోట వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మద్దిలపాలెం నుంచి హనుమంతవాక వైపుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు డివైడర్ను ఢీకొంది. డివైడర్ పై ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను దూసుకుంటూ అవతల వైపు రోడ్డుకు ఆర్టీసీ బస్సు చొచ్చుకు పోయింది. దీంతో అటుగా వెళుతున్న ట్రక్ ను బలంగా ఢీ కొంది. ఈ ఘటనలో క్యాబిన్ తునాతునకలైంది. డ్రైవర్ క్యాబిన్‌లో చిక్కుకుపోయాడు. ప్రమాదం జరిగిందని తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన పరుగులు తీసి డ్రైవర్‌ని బయటకు తీసే ప్రయత్నం చేశారు. కాగా అప్పటికే బస్సులో ప్రయాణిస్తూ ఉన్నవారంతా సురక్షితంగా బయటపడ్డారు. విశాఖ నుంచి వోల్వో శ్రీకాకుళం వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆర్టీసీ బస్ డ్రైవర్ కాలు విరిగింది. అత్యవసర చికిత్స నిమిత్తం డ్రైవర్‌ను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించడం జరిగింది. వ్యాన్ డ్రైవర్ కు కూడా దెబ్బలు తగిలాయి. మరో వంద మీటర్ల దూరం వెళితే వ్యాన్ గమ్యం చేరుకొనేది ఇంతలోనే ప్రమాదం జరిగి పోయింది. ఒకరి ప్రాణాలు కాపాడబోయి ఆర్టీసీ డ్రైవర్ మరొకరి ప్రాణాల మీదకు తీసుకువచ్చాడు. ఈ ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# సంగీత కళాకారులను ప్రోత్సహించాలి



విశాఖపట్నం : ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో స్వరరాగసుధ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు నేరెళ్ళ రమేష్ సారథ్యంలో అలనాటి పాత, కొత్తతరం సినీ గీతాలతో సినీ సంగీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రసంగిస్తూ సంగీత కళాకారులను, సంగీత సంస్థలను ప్రోత్సహించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన భారతీయ సంగీత కళా వైభవానికి కృషి చేస్తున్న కళాకారులను, కళా సంస్థల అధినేతలను ప్రశంసించారు. గౌరవ అతిథులుగా కొణతాల రాజు, సన్ మూర్తి, ప్రత్యేక ఆహ్వానితులుగా సిహెచ్.వి.సత్యనారాయణ, కొసన, ఎస్.శేషు మణి తదితరులు పాల్గొని సంస్థ అధ్యక్షులు నేరెళ్ళ రమేష్ చేపడుతున్న సాంస్కృతిక సేవలను కొనియాడారు.

సంస్థ అధ్యక్షులు నేరెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు సినీ మధుర గీతాలను శ్రావ్యంగా ఆలపించగా వాద్య కళాకారులు సంగీత సహకారాన్ని అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నేరెళ్ళ రమేష్, కార్యదర్శి నేరెళ్ల నాగేశ్వరరావు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి



డాబా గార్డెన్స్ : ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్ షిప్ (ఇస్కఫ్) గురువారం యశీ విపి కాలనీ రైతు బజార్ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది .కులమతాలకు ,దేశాలకు అతీతంగా మహిళా పురోభివృద్ధికి ,సమాన హక్కులు , సమాన గౌరవం ,సమాన అవకాశాలు కోసం ప్రతి మహిళ ముందడుగు వేసిన నాడే ప్రపంచగతిని మార్చి నూతనాధ్యాయానికి నాంది పలకగలరని నేటి ఆధునిక మహిళ చరిత్రను తిరిగి రాస్తుందని ఆనాడు మహాకవి గురజాడ చెప్పిన మాటలు నిజమవుతాయని కార్యక్రమంలో పలువురు వక్తలు ఈ సందర్భంలో గుర్తు చేసారు .

నేడు ఇంటా బయటా మహిళలపై జరుగుతున్న అన్నిరకాల వివక్షతలు, అన్యాయాలు , దౌర్జన్యాలు ,భౌతిక దాడులకు వ్యతిరేకంగా మహిళలు ముందుకు రావాలని , ఈ క్రమంలో ఇస్కఫ్ తన సహకారాన్ని అందిస్తుందని అన్నారు .

ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ హస్తం ఉంటుందని .కానీ ప్రతి స్త్రీ అభ్యున్నతికి పురుషుని సహకారం నామమాత్రంగానే ఉంటుందని అన్నారు .ఈ పరిస్థితి మారాలని మహిళల ప్రగతికి ప్రతి పురుషుని సహకారం పూర్తిగా ఉండాలని అప్పుడే సమాజం , ప్రపంచం ఉన్నత స్థాయికి చేరుకుంటుంది అని వక్తలు ప్రసంగిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ ప్రతినిధులు సుకుమారన్ ,సత్య కుమార్, మంజులత, బి. హేమలత, కృష్ణ వేణి, కె .సుధారాణి, సత్యవతి , డాక్టర్ విరియాల గౌతమ్, మూర్తి, రాంప్రభు , విజ్ఞానంద్ , సురేష్, గోవింద రాజులు

# తపాలా సిబ్బంది ధర్నా



కాకినాడ : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం కాకినాడ తపాలా ఉద్యోగులు మెయిన్ రోడ్డులోని కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అఖిలభారత తపాలా ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎస్‌విఎన్‌ఎస్ సాయిరాం, డి.వీరభద్రరావు, టిఆర్ సతీష్ కుమార్ తదితర నాయకులు ఆధ్వర్యం వహించారు. కెప్రసాదరావు సాగర్, చింతామణి , శ్రీనివాసరావు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.తపాలా విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి తురగా సూర్యారావు, సంఘీబావం ప్రకటించారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి




డాబా గార్డెన్స్ : వివిధ సంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆశ,అంగన్వాడి,మధ్యాహ్న భోజన మహిళా కార్మికులకు కనీస వేతనం 18వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట మహిళా సంఘ నాయకులు, మహిళలు నిరసన ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజకీయ నాయకులు అధికారులు అందరూ మహిళలకు ఎంతో సేవ చేస్తున్నాం అంటూ ప్రగల్బాలు పలుకుతున్న తప్ప నిజానికి మహిళలకు ఎక్కడ స్వాతంత్ర్యం లభించలేదని విమర్శించారు అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేసి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ప్రస్తుతం మహిళలపై దాడులు విపరీతంగా పెరిగిందని మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలంటూ వారు నినాదాలు చేశారు కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా స్త్రీలను గౌరవించడం ముఖ్యమని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ దరి గురజాడ అప్పారావు విగ్రహం వద్ద నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



డాబాగార్డెన్స్ : రైల్వే లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రక్షణ దినం పాటిస్తూ గురువారం రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్ద నిరసన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ సమస్యలపై స్పందించాలని, తగిన పరిష్కార మార్గాలు చూపాలంటూ కేంద్రానికి విన్నవించినవిన్న వించినా నేటివరకు అది అనుకున్న ఫలితాలను ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్లు, శాలరీ, ఇంక్రిమెంట్ లు, తదితర అంశాలపై రైల్వే చట్ట పరిధిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను కూడా త్వరితగతిన రైల్వేలో రిక్రూట్మెంట్ నిర్వహించాలన్నారు . అంబేద్కర్ అడుగుజాడల్లో తమ అసోసియేషన్ సిద్ధాంతాలు ఉంటాయి అని ,ఏ ఒక్క ఎస్సీ, ఎస్టి లకు అన్యాయం జరిగినా సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో రైల్వే లో పనిచేస్తున్న అన్ని శాఖల నుంచి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు తదితరులు పాల్గొని సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ

విశాఖపట్నం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), శ్రామిక మహిళా సమన్వయ కమిటీ- సిఐటియు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక గురజాడ విగ్రహం వద్ద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జి ప్రియాంక, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ కామేశ్వరి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని గతంలో రాజ్యసభలో 108 రాజ్యాంగ సవరణ చేసినప్పటికీ అది నేటికీ చట్ట రూపం దాల్చలేదు. మన భారత పార్లమెంట్ లో 11.28 శాతం మహిళలు, మన ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో శాతం మాత్రమే మహిళలు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండటం దురదృష్టకరం . చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మరో ప్రక్క ఆంధ్రప్రదేశ్లో మద్యం అమ్మకాలు రోజురోజుకీ పెరిగి ఇటీవల కాలంలో 17 శాతం మద్యం పైన ఆదాయం పెరిగిందని చెప్పి సంబంధిత అధికారులు వెల్లడించడం అంటే ప్రజల అనారోగ్యం కుటుంబాల విచ్ఛిన్నత పెరుగుతుందని దాని అర్థం. ప్రభుత్వాలు మద్యం నియంత్రణ కి పూనుకోవాలని, ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మద్యాన్ని పంపకం అదుపు చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టో లో మహిళా అంశాలు పొందుపరచాలని అన్నారు. మహిళలపై హింస రోజురోజుకీ పెరిగిపోతోంది మహిళలపై హింస అరికట్టడంలో ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై వేధింపులు అధికంగా ఉన్నాయని అన్నారు. మహిళలపై వేధింపులు అరికట్టడంలో ప్రభుత్వాలు ఫలం అయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై సత్యవతి, ఉపాధ్యక్షులు ఆర్ ఎన్ మాధవి, సంతోషం, బొట్ట ఈశ్వరమ్మ, సూర్య మణి, సహాయ కార్యదర్శులు పద్మావతి, రంగమ్మ, వరలక్ష్మి, మనీ, పద్మ, పుష్పాంజలి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధికార దాహం



ములగాడ: ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులు మోసగిస్తున్నారని మళ్ళ విజయప్రసాద్ మండి పడ్డారు జీవీఎంసీ మల్కాపురం అం అం 48 వ వార్డు పరిధిలోగల ప్రకాష్ నగర్ కోడలి వద్ద వైకాపా నాయకులు గురువారం ఉదయం ఏర్పాటుచేసిన నిరసన ర్యాలీలు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసి రాష్ట్ర ప్రజలను 5 సంవత్సరాల నుండి మోసం చేస్తుందని డేటా విషయంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల పూర్తి వివరాలతో ఉన్న విషయాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ఈ డేటా విషయంలో వైయస్సార్ పార్టీ పై బురద జల్లడం సరికాదని ఇలాంటి దురాగతాలు చేయడం తెలుగుదేశం పార్టీకే దక్కిందని నిజాయితీగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే సత్తా లేక ఓటమి పాలు అవుతారని భయంతో ఇటువంటి తప్పుడు దుర్మార్గాలు చేపడుతున్నారని ఆయన ఆవేశపూరితంగా అన్నారు అనంతరం ప్రకాష్ నగర్ నుండి మల్కాపురం పోలీస్ స్టేషన్ వరకు చేరుకున్న ఈ ర్యాలీ అక్కడ కొంతసేపు వైయస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ ఓట్ల తొలగింపు మా ప్రమేయం లేదని మాపై తెలుగుదేశం నాయకులు తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని రాబోవు ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాక తప్పదని తెలుగుదేశానికీ తగిన గుణపాఠం చెబుతామని పలువురు నాయకులు అన్నారు ఈ ర్యాలీలో వై ఎస్ ఆర్ సి పి వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి వాసు నాగేశ్వరరావు శరగడం పత్నీ రావు కొల్లి నూకిరెడ్డి

దాసరి రవి ఆడారి హరీష్ ఎన్ వి రమణ చిట్టి నూకరాజు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గీతంలో చైనా కంపెనీ ప్రాంగణ నియామకాలు

## ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్ విద్యార్థులపై దృష్టి



సాగర్‌నగర్ : టెలివిజన్‌ల తయారీలో చైనాలో పేరెన్నికగన్న చైనా స్టార్ ఆప్టో ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నెలకొల్పినున్న తమ ఉత్పాదక కేంద్రంలో పనిచేయడానికి గాను గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ నియామకాలను ప్రారంభించింది. కంపెనీ భారతీయ పరిపాలనా విభాగం మరియు మానవ వనరుల విభాగం డైరక్టర్ డేవిడ్ క్విన్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు గల బృందం ఈ నెల 10వ తేదీ వరుకు గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించనుంది.ఈ సందర్భంగా నియామకపు అధికారి డేవిడ్ క్విన్ మాట్లాడుతూ చైనా తరువాత ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పుతున్న ఉత్పాదక కేంద్రం ప్రపంచలోనే అతిపెద్దదని తెలిపారు. దాదాపు రూ. 2,200 కోట్ల రూపాయిలతో దశల వారీగా విస్తరించనున్న తమ కంపెనీ ఉత్పాదక కేంద్రాన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలన్నది లక్ష్యమని తెలిపారు. కెంపెనీకి అవసమైన ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఆటోమేషన్, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, మెటిరియల్ సైన్స్ నేపద్యం గల ఆంధ్రప్రదేశ్ పట్టభద్రుల కోసం ప్రాంగణ నియామకాలు చేపడుతున్నామన్నారు. అలాగే సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, హెచ్.ఆర్. విభాగాలకు నియామకాలు నిర్వహిస్తామని తెలిపారు. గీతం విద్యార్థుల ప్రతిభ అత్యున్నతంగా ఉందని పేర్కొన్నారు. ఇకపై తరచు గీతంలో ప్రాంగణ నియామకాలు జరుపుతామన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ప్రారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. చైనా,జపాన్, జర్మనీ భాషలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సిద్దమన్నారు. గీతం నుంచి ఇప్పటికే 2000 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, జపాన్, చైనా కంపెనీల రాకతో ప్రాంగణనియామకాల సంఖ్య పెరుగుతుందన్నారు. గీతం ట్రైనింగ్-ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ చైనా కంపెనీ ప్రతినిధులకు ఆహ్వానం పలకారు.

### పంచగ్రామాల భూముల్లో
# 500 గజాలు దాటితే ఆక్షన్
## మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

సింహాచలం : పంచ గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న భూసమస్య పరిష్కారానికి ఇటీవల విడుదల చేసిన జీవోలో పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని దారిద్ర్య రేఖకు దిగువున వున్న పేదలకు 100 గజాలకు ఉచితంగా క్రమబద్దీకరించాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అలాగే 101 నుంచి 200 గజాల వరకు బిపిఎల్ కుటుంబాలకు 1998 రిజిస్ట్రేషన్ వాల్యూలో 7.5 శాతం చెల్లిస్తే సరిపోతుంది. అలాగే 1 నుంచి 200 గజాల వరకు దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు 1998 రిజిస్ట్రేషన్ వాల్యూలో 7.5 శాతం చెల్లిస్తే సరిపోతుంది. 201 నుంచి 300 వరకు 15 శాతం, 301 నుంచి 500 వరకు 1998 రిజిస్ట్రేషన్ వాల్యూలో 30 శాతం చెల్లిస్తే స్థలాలను క్రమబద్దీకరించాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసింది. 500 గజాలు దాటితే ఆక్షన్‌లో పాల్గొని స్థలాన్ని పొందాల్సి వుంటుందని నిర్ణయం తీసుకున్నారు. అయితే అధిక మొత్తంలో ఉన్న 500 గజాలు దాటిన భూయజమానులు రైతులు నుంచి ఈ నిర్ణయం వల్ల తీవ్ర వ్యతిరేకత రావటంతో స్థానిక నాయకులు మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడును కలిసి ఈ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారినుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతుందని సీఎంకు తెలియజేయడంతో స్పందించిన సీఎం వెంటనే జీవో నెంబర్ 229లో 500 గజాలు దాటిన భూమికి వేలం వేయడాన్ని విరమించినట్టు జీవోలో పొందుపర్చడంతో నాయుకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు వెంట టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, 72వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహానరసింహం ,టీడీపీ నాయకుడు కర్రిస్వామి, కర్రి సీతారాం, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### గ్రామిణ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం
# "కాలేజ్‌కనెక్ట్"

సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామిణ ప్రాంత ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రారిశ్రామిక వేత్తల సహాయంతో మార్గదర్శకం చేసేందుకు గత ఆరునెలలుగా కాలేజ్‌కనెక్ట్ పేరిట కార్యక్రమాలను నిర్వహింస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటి సలహదారు జె.ఎ.చౌదరి తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 2000 వేల మంది విద్యార్థులు కాలేజ్‌కనెక్ట్ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారని పేర్కొన్నారు.పరిశ్రమల అవసరాలను స్వయంగా పారిశ్రామిక వేత్తలను అడిగి తెలుసుకోవడం, నైపుణ్యం పెంచుకోవడానికి వారి నుంచి సలహలు స్వీకరించడం ద్వారా సాధరణ విద్యార్థులు సహితం అసాధారణమైన నిపుణులుగా మార్చడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గ్రామీణ ప్రాంత ఇంజనీరింగ్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు ఈ తరహ మార్గదర్శం అవసరమని గుర్తించి ఎంతో వ్యయప్రయాసలతో కాలేజ్‌కనెక్ట్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టామని తెలిపారు.

# బాబాను దర్శించిన యోగులు

శ్రీ కాక భుశుండి అవధూత

భగవాన్ బాబా పదకొండు మంది సాధకులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేకమైన ఆశీస్సులతో పాటు, వారికి నిత్యము ఆహారం సమకూర్చే ఒక అక్షయపాత్రను ప్రసాదించి, హిమాలయాలలో బదరీనాథ్‌కు 25 మైళ్ళ దూరంలో వాయవ్యదిశలో నరనారాయణ పర్వతం మీద ఊర్వశీకుండ్ సమీపంలో ఒక నివాసయోగ్యమైన గుహలో తాపస జీవితం గడపమని పంపారు. భగవాన్ బాబా అప్పుడప్పుడు ఆ గుహ ఆశ్రమంలో ప్రత్యక్షమై వారికి సాధనలో వచ్చిన సంశయాలను నివృత్తి చేస్తూ ఉన్నారు. సుమారు ఐదువందలు లేక వేయి సంవత్సరాల ఆయుష్షు కలిగిన మహా సిద్ధపురుషులు అప్పుడప్పుడు ఈ నరనారాయణ గుహాశ్రమానికి వచ్చి వారితో బాబా గురించి సంభాషించి, అక్షయపాత్రలో బాబా సృష్టించిన ప్రసాదం స్వీకరించి వెళుతుండేవారు. అటువంటి సిద్ధపురుషులలో 1. కాక భుశుండి అవధూత 2. మరొక వేదాంత పరివ్రాజక సిద్ధ పురుషుడు 3. మహావతారబాబా 4. బాబా సుందరదాస్ 5. దేవరియా బాబా 6. భృగుబాబా వంటి వారు కొందరు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యత్వం గుర్తించిన మహానుభావులు. కాక భుశుండి అవధూత అనేది వీరి పేరు కాదు. ఈ సిద్ధ పురుషుడు హిమాలయాలలో కాక భుశుండి పర్వతం మీద నివసిస్తున్నారని నరనారాయణ గుహలోని మన ఆశ్రమవాసులు వారిని అలా భావన చేశారు. వీరు మొదటిసారి నరనారాయణ గుహకు వచ్చినప్పుడు ఆశ్రమవాసులు 'అయ్యా! శివావతారమైన శ్రీ సత్యసాయినాథ భగవానుని గురించి మీ అభిప్రాయం తెలుసుకొనవచ్చునా?' అని అడిగారు. అప్పుడు ఆయన భగవద్గీత విభూతియోగంలోని

నమో విదుః సురగణాః ప్రభవం న మహర్షయః!
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః!

అనే శ్లోకం చెప్పి కృష్ణుడు అర్జునునితో 'అర్జునా! నా అవతార రహస్యమును దేవతలు ఎఱగరు. ఋషులూ ఎఱగరు. కారణమేమంటే దేవతలు మరియు మహర్షులకు నేను కారణభూతుడను. ఆదికర్తను!' అన్నాడు. ఇలా చెప్తూ ఆ అవధూత 'దివ్యదృష్టి కలిగి, మంత్ర



సాక్షాత్కారము చేసుకునే మహర్షులు కూడా అవతారతత్వాన్ని గుర్తించలేనప్పుడు నావంటి సాధారణమైన వ్యక్తి వారిని ఎలా తెలుసుకోగలగుతాడు?'' అని పలికారు. మరికొన్ని రోజులు గడిచాక ఒకసారి బాబావారి గురించి సంభాషణ వచ్చినప్పుడు కాక భుశుండి అవధత 'అవతారమూర్తియైన భగవంతుని దర్శనం చేసుకొని వారి అనుగ్రహాన్ని పొందుతున్న మీరు అత్యంత అదృష్టవంతులు. కాని అవతారమూర్తి మమ్మల్ని దగ్గరకు రానీయటంలేదు. ఇటువంటి స్థితిలో వారి ఆశీర్వాదం లభించటం మాకు అసాధ్యంగా ఉంది' అన్నారు.


ఈ సిద్ధపురుషుని మాటలనుబట్టి వీరు సాయినాథుణ్ణి అవతార మూర్తిగా స్వీకరించారని, వారి అనుగ్రహం కోసం తపన చెందు తున్నారని స్పష్టమవుతున్నది.

శ్రీ వేదాంత పరివ్రాజక సిద్ధపురుషుడు

ఈ మహాపురుషుని పేరు అడిగే సాహసం ఆశ్రమవాసులెవ్వరూ చేయలేదు. ఈ మహనీయుడు నరనారాయణ గుహకు వచ్చి ఆధ్యాత్మిక సంభాషణ చేస్తున్నప్పుడు బాబా పంపిన ఆశ్రమవాసులు వారితో మెల్లగా తాము సత్యసాయిబాబావారూ పంపగా వచ్చిన సాధకులమని, ఆ విశేషాలు వివరించి చెప్పినప్పుడు ఆ సిద్ధ పురుషుడు వారితో 'అవును, శివుడు సత్యసాయిబాబా రూపంలో అవతారం దాల్చాడు! కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆయన మావంటి సిద్ధపురుషుల్ని దగ్గరకు రానీయటంలేదు' అన్నారు.ఈ మహనీయుని మాటల్లో కూడా వారు బాబాను పరమశివుని అవతారంగా అంగీ కరించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

... సశేషం

# నాలుగేళ్ల తరువాత..



మాజీ ప్రియుడు శింబుతో హన్సిక మళ్లీ జోడీ కట్టబోతున్నది. నాలుగేళ్ల విరామం తర్వాత ఈ జంట వెండితెరపై సందడి చేయనున్నారు. గతంలో శింబు హన్సికల ప్రేమాయణం కోలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా నిలిచింది. సన్నిహితుల ద్వారా ఈ జంట మధ్య మొదలైన పరిచయం కొద్ది రోజుల్లోనే ప్రణయానికి దారితీసింది. ఇరు కుటుంబాల అనుమతితో వీరు పెళ్లిచేసుకోబోతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. పెళ్లిపీటల వరకు చేరుకున్న వీరి ప్రణయబంధానికి మనస్పర్థలతో అనూహ్యంగా బ్రేక్‌పడింది. 2015లో వీరిద్దరి కలయికలో వాలు అనే సినిమా రూపొందింది. ప్రేమాయణానికి గుడ్‌బై చెప్పిన తర్వాత శింబు, హన్సిక కలిసి సినిమా చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మహా సినిమాలో మళ్లీ జంటగా నటిస్తున్నారు. శింబుతో సినిమా చేస్తున్న విషయాన్ని హన్సిక స్వయంగా ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. ఆసక్తికర వార్తను అందరితో మేమే పంచుకోవాలని అనుకున్నాం. కానీ అనుకున్నదాని కంటే ముందే లీకైంది అంటూ శింబు, హన్సిక ఒకరి చేతిని మరొకరు పట్టుకున్న ఓ ఫొటోను పంచుకున్నది. హన్సిక ట్వీట్ కోలీవుడ్‌లో వైరల్‌గా మారింది. శింబు ఈ సినిమాలో అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. హన్సిక కోసమే అతడు ఈ సినిమాను అంగీకరించినట్లు ప్రచారం జరుగుతున్నది.



# చిత్రభాను

## మహేష్ కెరీర్‌లో ది బెస్ట్ మహర్షి!



వంశీ పైడిపల్లి కెరీర్‌లోమహర్షి అత్యుత్తమ స్క్రిప్ట్. ఈ చిత్ర కథ కోసం తను రెండేళ్లు కష్టపడ్డాడు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని హీరో మహేష్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తం చాలా ఆనందంగా వున్నాం. అయితే ఇంత కష్టపడి పూర్తి చేసిన చిత్రానికి పోస్ట్ ప్రొడక్షన్‌వర్క్ హడావిడిగా చేయడం ఇష్టం లేదు. అందుకే మే 9న చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు దిల్ రాజు. సి.అశ్వనీదత్, పీవీపీతో కలిసి ఆయన నిర్మిస్తున్న తాజా చిత్రం మహర్షి. మహేష్‌బాబు కథానాయకుడు. పూజా హెగ్డే కథానాయిక. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేస్తున్నారు. దిల్ రాజు మాట్లాడుతూ ఈ నెల 17తో నాలుగు పాటలు మినహా టాకీ మొత్తం పూర్తవుతుంది. రెండు మాంటేజ్ సాంగ్స్‌ని అబుదాబిలో, మరో రెండు పాటల్ని సెట్స్‌లో చిత్రీకరించనున్నాం. ఏప్రిల్ 12 వరకు ఈ పాటల్ని పూర్తి చేస్తాం. సినిమా ప్రారంభం రోజున ఏప్రిల్ 5న విడుదల చేయాలని తొలుత అనుకున్నాం. యుఎస్ షెడ్యూల్, వీసాల కారణంగా నెల రోజుల పాటు చిత్రీకరణ ఆలస్యం కావడంతో ఏప్రిల్ 25న విడుదల చేయాలనుకున్నాం. వంశీ పైడిపల్లి చేసిన సినిమాల్లో మహర్షి అత్యుత్తమ చిత్రం. ఇంత అద్భుతంగా వచ్చిన చిత్రాన్ని హడావిడిగా విడుదల చేస్తే ఎలా అనే భయం మా అందరిలో మొదలైంది. అవుట్ పుట్ అద్భుతంగా వుండాలన్న భావనతో చిత్ర విడుదలను మే 9కి మారుస్తున్నాం. అశ్వనీదత్‌గారు నిర్మించిన జగదేకదేకవీరుడు అతిలోక సుందరి, మహానటి చిత్రాలు ఇదే తేదీన విడుదలై బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచాయి. మా సంస్థ నుంచి వచ్చిన ఆర్య, పరుగు, భద్ర చిత్రాలు ఇదే నెలలో విడుదలై మంచి విజయాల్ని సాధించాయి. ఆ రకంగా మాకిది సెంటిమెంట్ నెల. మహర్షి మహేష్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ద బెస్ట్ ఫిల్మ్‌గా నిలుస్తుంది. ఇప్పటికే మా సంస్థలో ఎఫ్2తో బ్లాక్‌బస్టర్ వచ్చేసింది. మహర్షి ఈ సమ్మర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందని నమ్మకంగా చెబుతున్నాను. మేలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసిన వారంతా మా చిత్రాన్ని తప్పకుండా చూస్తారు. పరీక్షలు పూర్తయిన విద్యార్థులు, ఫ్యామిలీస్ అంతా మా సినిమా కోసం థియేటర్‌కు తప్పకుండా వస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

## నైన్టీస్ తారలతో కిట్టి పార్టీ!



భాగ్యశ్రీ, మధుబాల, దీప్తీ భట్నాగర్, సదా, సుమన్ రంగనాథన్, పూజా ఝువేరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం కిట్టి పార్టీ. సుందర్ పవన్ దర్శకుడు. ఆచార్య క్రియేషన్స్, బ్లూ సర్కిల్ కార్పొరేషన్ పతాకంపై భోగేంద్ర గుప్త నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ లోగో ఆవిష్కరణ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుడు మాట్లాడుతూ ఇదొక ఫీమేల్ బడ్డీ డ్రామా. అలాగని ఇది ఆడవాళ్లకు సంబంధించిన సినిమా అని మాత్రం చెప్పను. కానీ సినిమాలో ఎక్కువ భాగం ఆడవాళ్లు మాత్రమే కనిపిస్తారు. నాకు తెలిసిన కొన్ని నిజజీవిత సంఘటనల స్ఫూర్తితో రాసుకున్న కథ ఇది. ఆరుగురు మహిళల చుట్టూ కథ తిరుగుతుంది. భాగ్యశ్రీ, మధుబాల, దీప్తీ భట్నాగర్, సదా, సుమన్ రంగనాథన్, పూజా ఝువేరి, హరితేజ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వీరందరిని ఒప్పించడం కొంత కష్టమైంది. భోగేంద్ర గుప్త లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తాం అన్నారు. మహిళల ద ృక్కోణం నుంచి ఈ చిత్ర కథని రాసిన దర్శకుడు సుందర్ పవన్‌ను అభినందిస్తున్నాను. వినోదం కోసం తీస్తున్న సినిమా కాదిది. సమాజంలో అందరం కలిసి ఉన్నత స్థాయికి ఎదగడం, ఉన్నత జీవన ప్రమాణాల కోసం పనిచేయడం వంటి అంశాలతో తీస్తున్న సినిమా ఇది. హాలీవుడ్‌లో వచ్చిన డెస్పరేట్ హౌజ్ వైఫ్స్, సెక్స్ అండ్ ది సిటీ సినిమాల తరహాలో వుంటుంది అని భాగ్యశ్రీ తెలిపారు.

సినిమాలో నేను పూజా ఝువేరికి తల్లిగా నటిస్తున్నానని మధుబాల తెలిపింది. దర్శకుడు శంకర్ తరువాత పవన్‌లో అంత పెర్ఫెక్షన్ చూశానని సదా పేర్కొన్నారు. 20 ఏళ్ల తరువాత హైదరాబాద్ రావడం ఆనందంగా వుందని, పెళ్లిసందడి రోజులు ఇంకా గుర్తున్నాయని దీప్తీ భట్నాగర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సుమా రంగనాథన్, హరితేజ తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవిప్రకాష్ క్రిష్ణంశెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం అద ృశ్యం. జాన్, అంగనరాయ్, కల్పన ప్రధాన పాత్రలను పోషించారు. ఈ చిత్ర గీతాలను ప్రముఖ దర్శకుడు కె. విశ్వనాథ్ విడుదలచేశారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత మాట్లాడుతూ హారర్, సస్పెన్స్ హంగులతో సాగే వినోదాత్మక చిత్రమిది. అద ృశ్యమైన ప్రియురాలి కోసం ఓ ప్రియుడు సాగించే అన్వేషణ నేపథ్యంలో ఆసక్తికరంగా సాగుతుంది. ఈ సినిమాలోని

## ఇలకొచ్చే జాబిల్లి

రెండు గీతాలకు వెన్నలకంటి సాహిత్యాన్ని అందించారు. మెలోడీ ప్రధానంగా సాగే ఇలకొచ్చే జాబిల్లి పాట అందరిని అలరిస్తుంది. ఈ నెలలోనే సినిమాను విడుదలచేస్తాం అని తెలిపారు. ప్రియ, తేజరెడ్డి, హర్షద, జయవాణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం:ఆల్‌డ్రిన్, ఛాయాగ్రహణం:రామ్‌పినిశెట్టి.

# నాడు దొంగ అన్న జగన్ నేడు దొరైపోయాడా?

- జగన్ మళ్లీ తిట్లు తింటాడా?
- దాడి చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వైసీపీ శ్రేణులు
- గతం మర్చిపోయారా అంటూ అధినేత పైనా అసహనం



*జగన్ ఒక దొంగ.. పరిపక్వత లేని రాజకీయ నాయకుడు.. అతనిలో మార్పు రాలేదు.. తల్లికీ, చెల్లికీ విలువ ఇవ్వడు. ఈ మాటలన్నది ఏ ప్రతిపక్షానికో చెందిన నాయకుడు కాదు. సాక్షాత్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తనయుని ఓటమితో అసహనానికి గురైన దాడి వీరభద్ర రావు అన్న మాటలివి. నేడు అదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దాడి వీరభద్రరావు దృష్టిలో ఉజ్వల భవిష్యత్తు కలిగిన రాజకీయ నాయకుడిగా భావించి వైఎస్ఆర్ సీపీ పంచన చేరుతున్న దాడి.*

అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు వైసీపీలో చేరుతున్నారనే వార్త ఆ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. ఎందుకంటే తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడిన వ్యక్తికి తమ పార్టీ నిజంగానే అవకాశం కల్పిస్తోందా!? అంటూ ఆ పార్టీ నాయకులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే టీడీపీలో ఉన్నంత కాలం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డిని తిట్టని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన మరణం తర్వాత అతని తనయుడు జగన్మోహన్ రెడ్డిని కూడా విడిచి పెట్ట లేదు. నిరంతరం ఏదో ఒక నింద మోపుతూ పూటగడుపుకున్నారనే వాదన ఉంది. చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వకపోగానే పార్టీ అధినేత అని కూడా చూడకుండా నానా మాటలు అని పార్టీ నుంచి బయటకు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. తదనంతర కాలంలో చంచల్‌గూడా జైలులో జగన్మోహన్ రెడ్డిని తనయుడు రత్నాకర్ తో సహా కలిసి విజయమ్మ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కండువా కప్పుకున్నారు. దానిని నిరశించిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాటలు సైతం లెక్క చేయకుండా విశాఖ పశ్చిమ టికెట్ కేటాయించారు. ఆ సమయంలో వీరభద్రరావు మాటకు ముందు వెనుక జగన్మోహన్ రెడ్డిని ఇంద్రుడు చంద్రుడు అంటూ పొగిడారు. అదే సమయంలో కొణతాల రామకృష్ణ పార్టీని విడిచి వెళ్లిపోయారు. అలాగని వీరభద్రరావు కూడా ఆ పార్టీలో కొనసాగలేదు. పైగా అతని కొడుకు ఎన్నికల్లో ఓటమి పాలైన మరుక్షణం జగన్ ఒక దొంగ, అతనిలో మార్పు రాలేదు, తల్లికి చెల్లికే విలువ ఇవ్వడు అంటూ అనేక మాటలు అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుండి బయటకు వచ్చేసిన సంగతి కూడా అందరికీ తెలిసిందే. తదనంతర కాలంలో తిరిగి టీడీపీలో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినా చంద్రబాబు నాయుడు ససేమిరా అన్నారని వినికిడి. అయినా సరే వీరభద్రరావు ప్రతీ ఇంటర్వ్యూలో బాబు పిలిస్తే టీడీపీలోకి వెళతా అన్నారు తప్ప ఏ రోజూ జగన్ పిలిస్తే వైసీపీలోకి వెళ్తానని అనలేదు. పైగా వైసీపీలో చేరడమే తాను చేసిన పొరపాటుగా చెప్పేవారు. ఇటీవలి కాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఇంటికి రప్పించుకోవడం ద్వారా ఎర వేసినా చంద్రబాబు ఏ మాత్రం పట్టించుకోలేదు. మరి జగన్మోహన్ రెడ్డి తనకు గతంలో దాడి చేతిలో జరిగిన అవమానం మరచిపోయాడో ఏమో కానీ ఇప్పుడు తిరిగి ఆ పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారట. అదే ఆ పార్టీ నాయకుల్లో తీవ్ర ఆవేదనను నింపుతోంది. ఎందుకంటే తీరా పార్టీలో చేర్చుకొన్నాక ఒకవేళ చంద్రబాబు నాయుడు ఆహ్వానిస్తే మళ్లీ తమ పార్టీ అధినేతను తిట్టని తిట్లు తిట్టకుండా తిట్టి వెళ్లిపోయాడని గ్యారంటీ ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అమర్ భయపడి ఈ తరహా ఒప్పందం కుదిరించాడనేది కొందరి వాదన. అయినా పాతికేళ్లు అన్నం పెట్టిన టీడీపీకే విలువ ఇవ్వని వీరభద్రరావు ఇక తమ పార్టీకి ఎందుకు విలువ ఇస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా దాడి వైసీపీలో చేరితే ఆ పార్టీ నుంచి గతంలో మాదిరిగా కొందరు పెద్దలు వలస వెళ్లిపోవడం ఖాయమనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.



పర్యవేక్షణలో త్రివిధ దళాలకు చెందిన అధికారులు గురువారం విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌ను సందర్శించారు. కొందరు విదేశీ మిలిటరీ అధికారులు కూడా పోర్ట్‌ను సందర్శించిన వారిలో ఉన్నారు. పోర్ట్ డెప్యూటీ చైర్మన్ హరనాథ్ అధికారులకు సాదర స్వాగతం పలికారు. పోర్ట్‌లో ఎగుమతులు దిగుమతులకు సంబంధించిన వివరాలను డెప్యూటీ చైర్మన్ వివరించారు. పోర్ట్ కార్యకలాపాల పట్ల మిలటరీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా అవార్డ్స్‌కు శ్రీమిత్ర చేయూత



విశాఖ సిటీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డ్స్ ఈ నెల 17వ తేదీన ఆంధ్ర అసోసియేషన్ గోదావరి ఆడిటోరియంలో వీ టీమ్ ఎంటర్‌టైన్మెంట్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచం నలు మూలా ల నుండి వివిధ రంగాలలో మహిళ లకు పురాస్కారాలు అందచేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీమిత్ర కూడా తోడ్పడు తోందని శ్రీమిత్ర చౌదరి అన్నారు.

వీరు మామ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా మూడవ సంవత్సరం నిర్వహిస్తున్నారని, ఇలాంటి మహోన్నత కార్యక్రమం లో పాలు పంచుకోవడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

## మోడీ సభ విజయవంతానికి ధన్యవాదాలు

### విశాఖ ఎంపీ హరిబాబు



విశాఖపట్నం: రానున్నవి ఎన్నికల రోజులు కావున జరగనున్న పార్టీ సభలను విజయవంతం చేయాలని, వారి అనుభవాలు కార్యకర్తలకు వివరించాలని నగర బిజెపి ఎంపీ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. గురువారం జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజా చైతన్య సదస్సు గూర్చి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విధి విధానాలు, ప్రణాళికలు ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశానికి నగర పదాధికారులు, వార్డు అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు, సమావేశంలో వివిధ బాధ్యతలు నిర్వహించిన వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాయకులు వారి అనుభవాలు, ఏర్పాట్లు చేయుటకు వారు ఎదుర్కొన్న సవాళ్లు వివరించారు. అలాగే నియోజకవర్గ కన్వీనర్లు జనసమీకరణ జరిపిన విధానము దానికి సహకరించిన వార్డు అధ్యక్షులు అందరికీ ధన్యవాదములు తెలియజేసారు.

ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన నగర అధ్యక్షుడు ఎం నాగేంద్ర అందరికీ ధన్యవాదములు తెలియజేసారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ హరిబాబు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రానున్నది ఎన్నికల రోజులు కాబట్టి అనేక సమావేశాలు జరుగుతాయి కాబట్టి ఈ అనుభవాన్ని ఉపయోగించి రానున్న రోజులలో అన్ని సమావేశాలు విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి అతిథులుగా చలపతిరావు, మాజీ స్టేట్ ప్రెసిడెంట్, ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి , నారాయణ రావు, జి.సి. నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సురేంద్ర, బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు, కే ఎంపి చక్రవర్తి రాష్ట్ర ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు, నగర ప్రధాన కార్యదర్శులు కేశవ కాంత్, దాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సైనా, శ్రీకాంత్‌పైనే ఆశలు

బర్మింగ్‌హామ్: భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లో శుభారంభం చేశారు. తమ తమ విభాగాల్లో జరిగిన తొలి రౌండ్ పోరులో ఘన విజయాలు సాధించారు. ఈ మెగా టోర్నీ మాజీ ఫైనలిస్టు సైనా 21-17, 21-18 తేడాతో క్రిస్టీ గిల్మోర్ (స్కాట్లాండ్)ను వరుస గేముల్లో ఓడించింది. తర్వాతి రౌండ్లో ఆమె డెన్మార్క్‌కు చెందిన లైన్ జ్‌మార్క్‌తో తలపడనుంది. ఫ్రాన్స్ ఆటగాడు బ్రైస్ లెవెర్డెజ్ 21-13, 21-11ను కిదాంబి శ్రీకాంత్ చిత్తు చేశాడు. రెండో రౌండ్లో అతడు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతక విజేత జొనాథన్ క్రిస్టీతో పోరాడనున్నాడు.

ఇంతకు ముందే రెండో రౌండ్‌కు చేరుకున్న బి.సాయి ప్రణీత్ హాంకాంగ్ ఆటగాడు లాంగ్ ఆంగుస్‌తో తలపడనున్నాడు. యువ కెరటం సమీర్ వర్మ పోరాడి ఓడాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్, ప్రపంచ నంబర్‌వన్ అక్సెల్‌సెన్ చేతిలో 21-16, 18-21, 14-21 తేడాతో ఓటమి చవిచూశాడు.

### బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో

## పీఎంఎవై లోన్ మేళా



శ్రీకాకుళం: బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీకాకుళం బ్రాంచి నందు గురువారం ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం క్రింద లబ్ధిదారులకు లోన్లు మంజూరు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్యాంక్ రీజనల్ మేనేజర్ శైలేంద్ర కుమార్ సింగ్ రూ. 73 లక్షల రుణాలు మంజూరు చేయడమైనది. కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచి మేనేజర్ కె. శాంతరాజు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్: తెలంగాణలో ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభంకానున్నాయి. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు బోధిస్తారు. ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అప్పుడే ఎండలు మండిపోతున్న సంగతి తెలిసిందే. ఇక పదో తరగతి పరీక్షలూ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పోడు రైతు ఇంట పసిడి పంట...

*వెండి తెరమీద హాలీవుడ్ నటుడు సిల్వెస్టర్‌స్టేలోన్ రాళ్ళ మధ్య.. చెట్ల మధ్య ప్రాక్టీస్ చేసి అంతర్జాతీయ పోటీలో విజేతగా నిలచే సరికి ప్రేక్షకుల చప్పట్లతో థియేటర్లు హోరెత్తుతాయి. ఏమీలేని ఒక గిరిజన తెగకు చెందిన పోడు వ్యవసాయం చేసుకునే సామాన్య రైతు బిడ్డ, అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్‌లో రెండు బంగారు పతకాలు సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు గగనతలంలో నిల బెట్టిందంటే..... మనం ఆమెను చూసి సగర్వంగా తలెత్తుకు తిరగాలి. కానీ, ఆమెను ఏ మేరకు మనం గుర్తిస్తున్నాం. ఈ ప్రభుత్వం ఎంత ప్రోత్సాహం అందించింది.? మిగతా క్రీడాకారుల్లా ఆమెకు గౌరవం దక్కుతున్నాదా? అదే ఆలోచించాలి.*



విజయనగరం: ఎక్కడో గిరి శిఖరాల్లో పుట్టి ... భరతగడ్డకు వన్నె తెచ్చిన తోయిక శిరీష పేరు జిల్లాలో మారుమ్రోగింది. ఒక గిరిజన జాతాపు తెగలో పుట్టి రెండు ఏళ్ళ పట్టుదలతో స్కోటాన్ కరాటే 18వ అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణ పతకాన్ని పట్టుకొచ్చి విజయనగరం జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ ముందు పెట్టింది. జిల్లాలో పార్వతీపురం రెవిన్యూ డివిజన్ గుమ్మలక్ష్మీపురం మండలం కురాసింగ్ గ్రామానికి చెందిన పోడు వ్యవసాయ రైతు మోహన్‌రావు కుమార్తె శిరీష. నిత్యం తన గ్రామంలో కరాటే ప్రాక్టీస్ చేస్తున్న పెద్దింటి సాగర్‌ను గమనించి తను కూడా ప్రాక్టీస్ చేయాలని భావించింది.

అయితే దానికి తగ్గ ఆర్థిక స్తోమత... బలవర్ధకమైన ఆహారం తన దగ్గర లేదు. అయినా ఆమె పట్టుదలని గుర్తించిన సాగర్ ఆమెకు రెండేళ్ళు శిక్షణ ఇచ్చాడు. అంతే ఇక కదనరంగాన దుమికిన చిరుతలా గత నెల 2, 3 తేదీల్లో విశాఖ పోర్ట్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో దుమికింది. 2వేల మంది క్రీడాకారులను వెనక్కు పంపించింది. బంగారు పతకాన్ని కైవశం చేసుకుంది. ఆ వెంటనే ఉభయ రాష్ట్రాలతో 16, 17 తేదీల్లో జరిగిన మ్యాచ్‌లో అంతర్రాష్ట్ర పోటీలకు పాల్గొనాలని పిలుపు రావడంతో అమలాపురం బయలు దేరింది. అక్కడ కూడా 600 మంది క్రీడాకారులతో తలపడి బంగారు పతకాన్ని సాధించింది. ఇక ఆమె లక్ష్యం. అంతర్జాతీయ పోటీ... ఆ వైపు మనసు పరుగులు తీసింది. ఇతర దేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొనాలని ఆశపడింది. సరిగ్గా అదే సమయానికి మార్చి 24, నుంచి మార్చి 2వ తేదీ వరకు (2019) శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ స్కోటాన్ కరాటే, కుమిట్ పోటీలకు వెళ్ళాలని తలంచింది.

ఎవరిని సాయం అడిగినా చేతులెత్తేశారు. చివరికి జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ స్పందించి 52 వేల రూపాయలు ఇచ్చారు. దాంతో ఉరకలేసిన ఉత్సాహంతో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. నిరంతరం గురువు సాగర్ దగ్గర మెళుకువలు నేర్చుకుంటూ శ్రీలంక పయనమైంది. తెలియని భాష... తెలియని ప్రాంతం. ఆమె తప్పా ఎవరూ గ్రౌండ్‌లో ఉండకూడదు. తనకు సాయం చేయడానికి.. ఉత్సాహ పర్చడానికి చుట్టూ తెలిసిన వారు కన్పించరు. అయితే ఆమె 'గురి' కేవలం పతకం మీద ఉంది. అంతే బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, బూటాన్, సౌధీ అరేబియా జట్లను మట్టికరిపించి 2వేల మంది క్రీడాకారులను తలదన్ని బంగారు పతకాన్ని సాధించింది. ఆరు దేశాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు హోరాహోరి ఆమెతో తలపడ్డారు. అయినా వీసమెత్తు కూడా తగ్గలేదు. వెనుకడుగు వేయలేదు. తనకు క్రీడాస్థలి అమ్మలాంటిదని ఆ మట్టికి ముద్దు పెట్టి తన సత్తా చాటింది. అప్పటికే బ్లాక్ బెల్టు స్థాయిలో మొదటి స్థానం కైవశం చేసుకుంది. ఇక ఇతర దేశాల క్రీడాకారులు సైతం క్రీడాస్థలిలో చప్పట్లతో ప్రోత్సహిస్తుంటే తానేంటో ఒక్కసారి మరిచి భారతదేశం పేరు మారుమ్రోగేలా బంగారు పతకాన్ని పట్టుకొచ్చింది.

ఆమెతో పాటు పెద్దింటి సాగర్ (కోచ్) బ్లాక్‌బెల్ట్ సెమినార్‌లో మన దేశం నుంచి నిలబడి రెండు రోజులు పాల్గొని మనమంటే ఏమిటో తెలిపారు. ఇక తోయిక శిరీష కేవలం కరాటేలోని కాదు.. కాట క్రీడలో తామ్ర పతకం, బి.సాయి రమణ రాజు కుమిటిలో వెండి పతకాన్ని కాట క్రీడలో తామ్ర పతకాన్ని సాధించారు. అంతా కలిసే వెళ్ళారు. కానీ, పోటీలు విడివిడిగా జరగటంతో అందరూ మరలా కలిసే వరకు 'విజయ'కరచాలనం చేసుకోలేదు. ఆ ఆనందాన్ని పంచుకుని విజయనగరం చేరుకున్నారు.








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com